# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 47 | సోమవారం 17-02-2025 | పేజీలు : 12 | వెల-6


**సూచికలు ఉన్నా లేనట్లే**

**-రోడ్లకిరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలు**

**-పట్టించుకోని సంబధిత అధికారులు**

**36 కిలో మీటర్లు 67 మలుపులు**

# మలుపులు ప్రమాదాలకు పిలుపులు

**కొత్తపల్లె: పల్లె వెలుగు**

ప్రభుత్వాలు ప్రయాణికుల సౌకర్యార్థం మారుమూల గ్రామాలకు సైతం రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగింది. అయితే అధికారుల నిర్లక్ష్య దోరని కారణంగా వాహనదారులు ప్రయాణికులు ప్రయాణం కొనసాగించే టప్పుడు సాఫీగా సాగాల్సిన ప్రయాణం ఆకస్మత్తుగా మలుపుల వద్ద ప్రమాదాలు సంభవించి ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలు అవుతున్నాయి. ఇవిధంగా తరుచు ప్రమాదాలకు పిలుపులుగా మలుపులు తయారయ్యాయి. మండల కేంద్రం నుంచి సంగమేశ్వరం, కొలనుభారతి దేవి ఆలయాలకు రోడ్డు వెంట ఉన్న గ్రామాలకు సుమారు 36 కిలోమీటర్లు ఉండగా 67 మలుపులు ఉన్నాయి

మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.. వాహన దారుడు.. జనార్దన్ రెడ్డి మలుపుల వద్ద ప్రత్యేకంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. సూచిక బోర్డులు ఏర్పాట్లు చేస్తే ప్రమాదాలు కొంతవరకు జరగవు అన్నారు. సూచిక బోర్డులు ఉన్నట్లయితే ఎదురుగా వస్తున్న వాహనదారులకు మలుపు ఉందని గమనించ వచ్చు. అవసరాల నిమిత్తం పట్టణ ప్రాంతానికి ప్రతిరోజు రావడం జరుగుతుంది. ప్రమాదాలు నివారణ కోసం అధికారులు క ృషిచేయాలి.





2లో

ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటాం..... ఎం. కేశవ మండలంలో పలు గ్రామాల సమీపంలో మలుపుల వద్ద ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. గ్రామాల సమీపంలో మలుపుల వద్ద ఉన్న పిచ్చి చెట్లు, ముళ్ళ కంపలను మొక్కలను తొలగించేందుకు క ృషి చేస్తాం. మలుపుల వద్ద ప్రత్యేకంగా సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేస్తాం. ప్రమాదాల నివారణ లక్ష్యం కోసం ప్రత్యేక చొరవ చూపుతాం.





## ఎన్టీఆర్ ను వెండితెరకు పరిచయం చేసి కృష్ణవేణి ప్రత్యేక గుర్తింపు పొందారు: పవన్ కల్యాణ్

**పాత తరం నటి, నిర్మాత కృష్ణవేణి కన్నుమూత**

**ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానంటూ పవన్ ప్రకటన**

**కృష్ణవేణి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని వెల్లడి**



పాత తరం నటి, నిర్మాత క ృష?వేణి కన్నుమూసిన సంగతి తెలిసిందే. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. తెలుగు చలన చితర పరిశ్రమలో తొలి మహి ళా నిర్మాతగా గుర్తింపు పొందిన క ృష?వేణి గారు తుదిశ్వాస విడిచారని తెలిసి చింతించానని వెల్లడించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. నటిగా, గాయనిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా క ృష?వేణి గారు బహుముఖ ప్రజ్ఞ చాటుకున్నారని కొనియా డారు. ఎన్టీఆర్ ను, ఘంటసాలను తెలుగు సినీ పరిశ్రమకు పరిచ యంచేయడం ద్వారా క ృష?వేణి ప్రత్యేక గుర్తింపు పొందా రని పవన్ కల్యాణ్ వెల్లడించారు. క ృష?వేణి గారి కుటుంబ సభ్యులకుప్రగాఢసానుభూతితెలియజేస్తున్నానని వివరించారు.

# 7 లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తున్నాం ! :సీఎం

**4 లక్షల మందికి ఉపాధి కల్పించనున్నాం**

**రాష్ట్రమంతా స్కిల్ సెంటర్లు పెడుతున్నాం**

**త్వరలో మెగా డీఎస్సీ ప్రకటించనున్నాం**

**కూటమి ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలివి**


**వీటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనది**

**కలిసికట్టుగా పనిచేసి కూటమిని గెలిపించండి**

**ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు సీఎం దిశానిర్దేశం**

**అమరావతి,** రాష్ట్రానికి సుమారు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, 4 లక్షల మందికి ఉపాధి కల్పించనున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రమంతా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పెడుతున్నామని, త్వరలో మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నామని తెలిపారు. ఇవన్నీ 8 నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలని, వీటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించేలా నాయకులంతా సమష్టిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి గుంటూరు, క ృషా?, ఉభయగోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో ఆదివారం సీఎం టెలికానారేన్స్ నిర్వహించారు. 'ప్రతి ఎన్నికా మనకు పరీక్షవంటిదే. మూడు పార్టీల అభ్యర్థులు కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ ఓటర్లను చైతన్యపర్చాలి. ఐదేళ్ల విధ్వంసపాలనలో గాడితప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టి, అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నాం' అన్నారు. ఎన్నికలకు 10 రోజుల సమయం మాత్రమే ఉందని, మూడు పార్టీల నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియామావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పనిచేయాలని సూచించారు.

సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కన్నా ఈ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ మెరుగ్గా ఉండాలన్నారు.



## ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు..

## నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

**ఉభయ గోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు**

**ఫిబ్రవరి 27న పోలింగ్... మార్చి 3న ఓట్ల లెక్కింపు**

**నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం**

వివరాలు 2లో

## 42 మంది కార్మికులను చిదిమేసిన బంగారు గని

**ఆఫ్రికా దేశం మాలిలో దురెటన**

**ఒక్కసారిగా విరిగిపడిన కొండచరియలు తప్పించుకునేలోపే మృత్యువాత పడిన కార్మికులు**



ఓ బంగారు గని కుప్పకూలిన ఘటన ఆఫ్రికా దేశం మాలిలో చోటుచేసుకుంది. ఈ దురెటనలో 42 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మాలి దేశంలోని తూర్పు ప్రాంతంలో ఉన్న ఈ గని కొందరు చైనా జాతీయులు నిర్వహణలో ఉంది. ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడడంతో కార్మికులు తప్పించుకోలేకపోయారు. కొన్ని రోజుల వ్యవధిలోనే మాలి దేశంలో జరిగిన రెండో ప్రమాదం ఇది. గత నెల 29న కొలికోరో ప్రాంతంలో ఉన్న ఓ బంగారు గని కూలిపోయిన ఘటనలోనూ ప్రాణనష్టం జరిగింది. మాలి దేశం ఆఫ్రికాలోని మూడో అతి పెద్ద బంగారం ఉత్పత్తిదారుగా ఉంది. ఇక్కడి జనాభాలో 10 శాతం కంటే ఎక్కువమంది గనులపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నారు. గతేడాది కూడా మాలిలో ఓ బంగారు గని కుప్పకూలి 70 మంది మ ృత్యువాతపడ్డారు. ఇక్కడి గనుల్లో చాలా వరకు అనుమతులు లేనివే ఉంటాయని తెలుస్తోంది.

## గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో లైంగిక వేధింపుల కలకలం

**ల్యాబ్ టెక్నీషియన్ డిప్లొమా కోర్సు చేస్తున్న విద్యార్థినులపై గుంటూరు జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్ ఉద్యోగి లైంగిక వేధింపులు**

**ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసిన బాధిత విద్యార్థినులు**

**ముగ్గురు అధికారులతో విచారణ కమిటీని వేసిన ప్రిన్సిపాల్**

2లో




## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. 18 మంది మృతి

**కుంభమేళా దగ్గర పడుతుండటంతో పెరిగిన రద్దీ**

**రైలు కోసం ప్రయాణికులు పోటెత్తడంతో తొక్కిసలాట**

**మృతుల్లో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు**

2లో




# మలుపులు ప్రమాదాలకు పిలుపులు

గ్రామీణ ప్రాంతాలనుండి మండలకేంద్రంకు పట్టణ ప్రాంతాలకు ప్రయాణం చేయాలంటే ఈ మలుపులు దాటోకొనే రావాలి. ప్రయాణం చేసే వాహనచోదకులకు ప్రయాణికులకు మలుపుల రూపంలో అనుకోని ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలను నివారించే రోడ్డు సూచికలు ఉన్నాకుడా లేనట్లే ఉన్నాయి. రోడ్లకు ఇరువైపులు పిచ్చిమొక్కలు, వివిధ రకాల చెట్లు పెరిగి సూచికలు కనపడక పోవడంతో మలుపుల వద్ద ప్రమాదాలు సంభవిస్తున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని చోట్ల సూచికలకు చనిపోయిన జంతుకళేభారాలను తగిలియ్యడం వల్ల సూచికలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు తె లుపుతున్నారు. మండలంలో ప్రసిద్ధిచెందిన దేవాలయాలైన ప్రాచీన సప్తనది సంగమేశ్వరాలయం, రాష్ట్రంలో ఎకైక సరస్వతిదేవి అమ్మవారి ఆలయాలను సందర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ ఆలయాలకు వెళ్ళే రహదారిపై సుమారు 67 మలుపులు ఉన్నాయి. కొత్తవారు కనుక సూచికలు లేక ఎక్కడ ఏ మలుపు ఉందో తెలియక. ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. ప్రమాదకుమైన మలుపుల కారణంగా ఎంతోమంది జీవితాలు అర్ధాంతరంగా తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయి కుటుంబ సభ్యులకు పుట్టెడు దుఖఃన్ని మిగులుస్తున్నాయి. అర్ధాంతరంగా తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయి కుటుంబ సభ్యులకు పుట్టెడు దుఖ:న్ని మిగులుస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరిగినా సంబధిత అధికారలు పట్టించుకోక పోగా నిమ్మకు నీరెత్తినట్లు. వ్యవరిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తపరుస్తున్నారు. ప్రమాదాలను అరికట్టేందుకు అదికారులు పిచ్చిమొక్కలను తొలగించడం, సూచికలను సరిచేయడం వంటి చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు అవేధన చెందుతున్నారు. ఫిబ్రవరి మాసంలో మహాశివరాత్రి కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలనుంచి మండంలోని సంగమేశ్వరం, కొలనుభారతి క్షేత్రాలను అధిక సంఖ్యలో భక్తులు, సందర్శకులు వస్తుంటారు. కొత్తవారు



కావడం మలుపులు ఎక్కడ ఉన్నాయో తెలియపోవడంతో ప్రమాదాలు జరిగే అవకావం లేకపోలేదు. అధికారులు రోడ్డు మరమ్మత్తులు,రోడ్డు వెంట చెట్లు, పిచ్చిమొక్కలను తోలగించక పోతే ఎన్నిప్రమాదాలు జరుగుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన సంబధిత అధికారులు స్పందించి నివారణ చర్యలు తీసుకోక పోతే మరి కొంత మంది రోడ్డు ప్రమాదాలకు గురికాక తప్పదని ప్రజలు వాపోతున్నారు.

# బయటి చూపు లోపలికి మళ్ళాక రాసుకున్న కవితలు






"ప్రభూ! నిన్ను సేవించుదామని ఎన్నో సుందర పుష్పాలు ఏరి తెచ్చాను. తుదకు వాటి సౌందర్యంపై మోహంతో నిన్నే విస్మరించాను" చలం అనువ దించిన టాగోర్ కవిత్వం...

బయటి చూపు లోపలికి మళ్ళాక రాసుకున్న కవితలు

**నా మొదటి పుస్తకం** "ప్రభూ! నిన్ను సేవించుదామని ఎన్నో సుందర పుష్పాలు ఏరి తెచ్చాను. తుదకు వాటి సౌందర్యంపై మోహంతో నిన్నే విస్మరించాను" చలం అనువ దించిన టాగోర్ కవిత్వం చదువుకున్నాక రాసుకున్న వాక్యాలివి. కవిత్వం పలికితే రాయ టమే గానీ, పనిగట్టుకు రాయటం లేదు. ఇంటర్ చదివే రోజుల్లో సహ జంగా ఉండే ఉద్రేకాలతో పాటు, శ్రీశ్రీ, సామ్యవాద సాహిత్యాల ప్రభావంతో సమాజాన్ని మార్చాలనే ఆవేశంతో రాస్తున్న కవి తలు, టాగోర్‌ని చదివాక ఆగిపోయినట్టున్నాయి. బయటి చూపు లోపలికి మళ్ళాక, మారాల్సింది నేను అనిపించాక, రాసుకొనే కవిత్వం మారింది. దైవం, ప్రక ృతి, మ ృత్యువు, ప్రేమ వంటి ఉదాత్తభావాలు కవితా వస్తువులయాయి. డిగ్రీ చివర్లో, 1986లో చలం రాసిన 'భగవాన్ స్మ ృతులు' పుస్తకం దొరికింది. ఒక ఆధ్యాత్మిక గురువు అత్యంత సరళంగా, సహజంగా, సూటిగా, దయగా ఉండటం గమనించి శ్రీ రమణ మహర్షి పట్ల గురుభావం కలి గింది. వారి సహేతుకమైన బోధ 'నిన్ను నీవు తెలుసుకో' జీవిత లక్ష్యమైంది. ఆ తర్వాత వచ్చిన కవితలని, ఇంటర్ లోని తెలుగు మాష్టారు జీయస్వీ నరసింహా రావుగారికి చూపిస్తే, చాలా బాగా రాస్తున్నావన్నారు.

1989లో వీటిని పుస్తకంగా తీసుకురావాలనిపించింది మా ఊరు తణుకులో సాహిత్య వాతావరణం చైతన్యవంతంగానే ఉండేది. నన్నయ్య భట్టారక పీఠం, రీడర్స్ ఫోరం సాహిత్య సభలు జరిపేవి. అయితే, స్వతహాగా ఉన్న బిడియం వల్ల ఎవరినీ కలవటం జరగలేదు. సంస్క ృతాంధ్రాల్లో పండితులైన చెరువు సత్యనారా యణ శాస్త్రిగారి దగ్గర కూర్చుని ఎడిట్ చేద్దాం అన్నారు జీయస్వీగారు. ఎడిటింగ్‌కి ముందు కొన్ని చిత్రమైన ప్రశ్నలు అడిగారు శాస్త్రిగారు. రైలు ఎక్క టానికి స్టేషన్‌కి టైముకి వెళతావా, ముందుగానా వంటివి. జవాబులు విని, నీ సాహిత్యం ప్రసిద్ధి పొందు తుంది వంటి మాటేదో అన్నారు. ఎడిటింగ్ జరిగింది. నేను చదవటం, వారిద్దరూ విని, సరి చేయటం. ముందుమాట అడిగితే రాసుకోమని, చెప్పుకుంటూ వెళ్ళారు శాస్త్రిగారు. ఆరాధన టైటిల్ నేననుకున్నానో, వారు చెప్పారో గుర్తులేదు. ఆరాధన భగవాన్‌కి అంకితమైంది. మా ఊరిలోనే రవి ప్రింటర్స్ లో పుస్తకం అచ్చుకి ఇచ్చాను. కవర్‌పై నా ఫోటో వేసుకోవాలనే ఆలోచన అప్పటికే ఉన్నట్టుంది. పాలంగి లోని రాయల్ ఆర్ట్స్ దగ్గరికి వెళ్ళి, ఫోటో ఇచ్చి, బొమ్మ గీయించాము. 1989 చివర్లో పుస్తకం వచ్చింది. ఆవిష్కరణ సభ తలపెట్టలేదు. తొలికాపీ దేవుడి దగ్గర పెట్టి ఉంటాను. లేదా తల్లిదండ్రులకి ఇచ్చి వుంటాను. కొన్ని పత్రికలకి సమీక్షలకి పంపి ఊరుకున్నాను. తర్వాత చలంగారి సన్నిహితులు చిక్కాల క ృషా? రావుగారికి పంపిస్తే, వారంలో ఉత్తరం వచ్చింది. మరునాడు ఇద్దరు వ్యక్తులు ఇంటికి వచ్చారు క ృషా? రావుగారు చెప్పారంటూ. ఆలపాటి రాంబాబుగారు, పుల్లేశ్వరరావుగారు. 2018లో వెళ్ళిపోయేవరకూ, సుమారు మూడు దశాబ్దాలు లోపలి అన్వేషణలో సహచరుడిగా, సంక్లిష్ట సమయాల్లో అప్పుడిగా ఉన్నారు రాంబాబుగారు. తర్వాత రోజుల్లో చిరునామాలు దొరికిన ప్రము ఖులకి పుస్తకాలు పంపించాను. "మీవి మాటలతో రాయబడినప్పటికీ, మాటలను దాటి వెళ్ళిపోయాయి, సంవేదనా జగత్తును వదిలి, శుద్ధవేదనా జగత్తుకు" అన్నారు సంజీవదేవ్. "కవి తన్ను తాను వెదుక్కునే ప్రయత్నంలోనే కవిత్వం పుడుతుంది. అందుకనే నిజమైన, స్వచ్ఛమైన కవిత్వం రాయగలిగారు" అన్నారు ఇస్మాయిల్. "పట్టుపురుగులోంచి పట్టు వచ్చినట్లు, మీలోంచి కవిత్వం నిర్గతమవుతోంది" అన్నారు శేషేంద్ర. 2017లో ఆరాధన మూల కవితలు చదివితే, ఎడిటెడ్ కన్నా అవే మరింత సహజంగా తోచాయి. వాటినే కాల క్రమంలో కూర్చి, ఆరాధన రెండో ప్రతి తయారు చేసి ఆన్లైన్ లో ఉంచాను. కవర్ పై సవరించిన ప్రతి అని రాశాను గానీ, నిజానికి సవరించని ప్రతి అని రాయాలి.

1994లో తణుకు వచ్చి, నన్ను వెదికి పట్టుకున్న కొప్పర్తి గారి స్నేహం తర్వాత, 1995 లో నా తొలి హైకూ సంపుటి 'ద ృశ్యాద ృశ్యం' వచ్చింది. తణుకులో ఆవిష్కరణసభకి చేరా, ఇస్మాయిల్, కె. రామ్మోహన్ రాయ్ గార్లు వచ్చారు. బివివి ప్రసాద్ అప్పటి నుండి సాహిత్య ప్రపంచానికి తెలియటం మొదలైంది. తర్వాతి కాలంలో నాగభైరవ, ఓల్గా, అద్దేపల్లి 'ఆరాధన' చదివి సాంద్రమైన అనుభూతితో స్పందించారు.

# ఇసుక రీచ్‌లలో.. ఇష్టారాజ్యం!

**లారీకి రూ.50 వేల వరకు వసూలు**

**రీచ్‌ల్లోని లోడింగ్ కాంట్రాక్టర్లే సూత్రధారులు**

**లారీలను ఓఆర్ఆర్ చేర్చే బాధ్యత కూడా వారిదే**

**విజిలెన్స్, ఆర్టీఏ, పోలీసు కనుసన్నల్లోనే తతంగం**

**బీఆర్ఎస్ హయాం నుంచీ కొనసాగుతున్న దందా**

**ఆన్‌లైన్‌లో చూపని రీచ్‌ల్లోనూ విక్రయాలు**

**శివన్నగూడెం' వెళ్లాల్సిన ఇసుక హైదరాబాద్‌కు**

**లారీల జీపీఎసను కార్లకు అమర్చి తప్పుదోవ**

**కొన్ని చోట్ల సన్న ఇసుక పేరిట అదనపు వసూళ్లు**

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 16** పెద్దపల్లి జిల్లాలోని తాడిచర్ల బ్లాక్-2 గోపాల్‌పూర్ ఇసుక రీచ్.. సాధారణంగా ఇక్కడ ఎవరైనా లారీ యజమాని ఇసుక నింపుకోవాలంటే వెబ్‌సైట్‌లో బుక్ చేసుకుని.. డబ్బు చెల్లించి ఆర్డర్ కాపీ (ఓఆర్‌డీ) తీసుకోవాలి. కానీ, ఈ రీచ్‌లో లోడింగ్ కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యం. ఎలాంటి ఓఆర్‌డీలు లేకుండానే ప్రతి రోజూ రాత్రి 200 లారీల్లో ఇసుక నింపుతారు. ఒక్కో లారీకి రూ.50వేల వరకు తీసుకుంటారు. హైదరాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుకు చేరే దాకా తమదే బాధ్యత అని భరోసా ఇస్తారు. ఏకకాలంలో బయలుదేరే ఈ వాహనాలు ఉదయం 9గంటల కల్లా ఔటర్‌కు చేరుతాయి. భారీ ఓవర్‌లోడ్‌తో వెళ్లే లారీలను ఆయా జిల్లాల్లోని ఆర్టీఏ, మైనింగ్ విజిలెన్స్, పోలీసులు.. ఇలా ఏ అధికారి కూడా ఆపే ధైర్యం చేయరంటే అక్రమ దందా ఏ తీరులో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఒకసారి రాజధానికి చేరుకుని, ఇసుక అడ్డాపై లారీని నిలిపాక.. ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేయకపోవడం.. వారికి బాగా కలిసొస్తుంది. ఇదంతా ఈ ఒక్క రీచ్‌లో జరుగుతున్నది కాదు.. పెద్దపల్లి జిల్లాలోని తాడిచెర్ల బ్లాక్-1, తాడిచెర్ల బ్లాక్-2లోని ఖమ్మపల్లి, ఉటూరు, చల్లూరుతోపాటు ములుగు జిల్లాలోని బోరె నర్సాపూర్ ఇసుక రీచ్‌ల్లో ఇలాంటి అక్రమాలు నిత్య క ృత్యంగా సాగుతున్నాయి. ఉదాహరణకు ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు టీఎసఎండీసీ ఆధ్వర్యంలో ఇసుక కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైంది. అందులో పెద్దపల్లి జిల్లా తాడిచర్ల బ్లాక్-2లోని గోపాల్‌పూర్ ఇసుక రీచ్‌లో 33 లారీల్లో నింపాల్సిన 1,110 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఆన్‌లైన్‌లో పెట్టారు. కానీ, క్షేత్ర స్థాయిలో లోడింగ్‌కు వందకు పైగా లారీలు బారులు తీరినట్లు అక్కడికి లోడింగ్‌కు వెళ్లిన ఓ లారీ డ్రైవర్ 'ఆంధ్రజ్యోతి ప్రతినిధికి' ఫోన్ చేసి వివరించారు. ఓఆర్‌డీలు లేని వాహనాలకు కూడా లోడింగ్ చేస్తున్నారని వాపోయారు. ఇసుకను లోడింగ్ చేసుకోవడానికి గురువారం అర్ధరాత్రే తాను ఇసుక రీచ్‌కు చేరుకోగా.. శుక్రవారం సాయంత్రానికి లోడింగ్ పూర్తయిందని తెలిపారు. ఈ విధంగా రోజువారీగా టీఎసఎండీసీలో బుకింగ్ చేసే లారీలకు.. ఇసుక రీచ్‌ల్లో లోడింగ్ చేసే వాహనాలకు భారీగా వ్యత్యాసం ఉంటుంది. 12టైర్ల లారీలో 26 టన్నులు, 14టైర్ల లారీలో 32టన్నులు, 16టైర్ల లారీకి 35టన్నులు మాత్రమే ఇసుక లోడింగ్ చేయాల్సి ఉండగా.. ఇష్టానుసారం ఒక్కో లారీలో సామర్థ్యానికి మించి 50 టన్నులకుపైగా లోడింగ్ చేస్తున్నారు. ఇక, కరీంనగర్ జిల్లాలోని వావిలాల, సూర్యాపేట జిల్లాలోని వంగమర్తి, ఖమ్మం జిల్లాలోని ఓ వాగులో ఉన్న ఇసుక రీచ్‌ల వివరాలు టీజీఎండీసీ వెబ్‌సైట్‌లో కనిపించవు. కానీ, ప్రతి రోజూ ఒక్కో ఇసుక రీచ్ నుంచి వందకుపైగా లారీలు ఇసుకను లోడింగ్ చేస్తున్నాయి. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష తర్వాత కరీంనగర్ జిల్లాలోని వావిలాల ఇసుక రీచ్‌లో లోడింగ్‌ను ఆపేశారు. కానీ, సూర్యాపేట జిల్లాలోని వంగమర్తి, ఖమ్మంలోని వాగులో నుంచి ఇసుక తరలింపు ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఖమ్మం జిల్లాలోని వాగు నుంచి తీసే ఇసుకను ఖమ్మం, కోదాడ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిసింది. పాత ఓఆర్‌డీలతో, ఒకే నంబర్ ప్లేట్‌తో పదుల సంఖ్యలో లారీలు తిరుగుతున్నాయి. ఇక, సూర్యాపేట జిల్లాలోని వంగమర్తి ఇసుక రీచ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లాలోని శివన్నగూడెం ప్రాజెక్టుకు కేటాయించింది. కానీ, లోడింగ్ కాంట్రాక్టర్లు లారీ యజమానులతో కుమ్మక్కై హైదరాబాద్‌కు ఇసుకను తరలించేస్తున్నారు. వంగమర్తిలో ఇసుకను లోడ్ చేసుకున్న వాహనాలను జీపీఎస్ ద్వారా మానిటరింగ్ చేసే వ్యవస్థను రూపొందించారు. అయితే, చౌటుప్పల్ దాటాక లారీల్లోని జీపీఎస్ యంత్రాలను తొలగించి.. కార్లలో శివన్నగూడెం ప్రాజెక్టు వరకు వెళ్తున్నారు. ఇసుక లారీలు మాత్రం యథేఛగా జీపీఎస్ లేకుండా రాజధానికి వస్తున్నాయి. ఇదంతా గత ప్రభుత్వ హయాం నుంచీ సూర్యాపేట, నల్లగొండ జిల్లాల ఆర్టీఏ, మైనింగ్ విజిలెన్స్, పోలీసు అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోంది.

**సన్న ఇసుక పేరిట వసూళు** భూపాలపల్లి జిల్లాలోని బొమ్మాపూర్, ఎలికేశ్వరం ఇసుక రీచ్‌ల్లో దొడ్డు రకం ఇసుక దొరుకుతుందని ఆన్‌లైన్‌లో పొందుపర్చారు. దొడ్డు ఇసుక



కావాల్సిన లారీ యజమానులు బుకింగ్ చేసుకొని ఇసుక రీచ్‌లకు చేరితే వింత పరిస్థితి ఎదురవుతోంది. దొడ్డు ఇసుక స్థానంలో సన్న ఇసుక నింపుతున్నామంటున్న లోడింగ్ కాంట్రాక్టర్లు.. ఒక్కో లారీకి అదనంగా రూ.3-5వేల వరకు వసూలు చేస్తున్నారు. దీనిపై ఇటీవల కొందరు లారీల డ్రైవర్లు ఎదురుతిరగ్గా.. లోడింగ్ చేసేది లేదంటూ బొమ్మాపూర్ ఇసుక రీచ్ లోడింగ్ కాంట్రాక్టర్ వాగ్వాదానికి దిగారు. వాస్తవానికి ఇసుక సన్నదైనా, దొడ్డుదైనా టన్నుకు రూ.375 మాత్రమే టీజీఎండీసీ వసూలు చేస్తోంది. కానీ, ఇసుక రీచ్‌ల్లో సన్న ఇసుక అయితే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

**నిబంధనల ప్రకారం వెళ్తే..** హైదరాబాద్‌లో ప్రస్తుతం సన్న ఇసుక టన్ను ధర రూ.1700, దొడ్డు ఇసుక టన్ను ధర రూ.1600 ఉంది. నిబంధనల ప్రకారం లోడింగ్ చేసుకొని వచ్చే లారీలకు ఒక ట్రిప్పుకు రూ.6వేలు కూడా మిగలడం లేదు. 12టైర్ల లారీకి ఆన్‌లైన్‌లో టీజీఎండీసీ నుంచి ఓడీఆర్ పొందేందుకు రూ.10,756 చెల్లించాలి. భూపాలపల్లి వెళ్లి వస్తే టోల్‌గేట్ల ఖర్చు రూ.2700, డీజిల్ ఖర్చు రూ.15వేలు, డ్రైవర్‌కు రూ.4500, లేబర్‌కు, కాంటా చార్జీలు ఇతరత్రా రూ.2200తో కలిపి రూ.35,156 దాకా ఖర్చవుతోంది. 26టన్నుల ఇసుకను రూ.1600 చొప్పున విక్రయిస్తే వచ్చేది రూ.41,600. ఈ విధంగా ఒక ట్రిప్పు ద్వారా నిబంధనల ప్రకారం లోడింగ్ చేసుకునే లారీ యజమానికి రూ.6,444 మాత్రమే మిగులుతోంది. ఈ క్రమంలో టైర్ పగిలినా.. మరమ్మతుకు గురైనా ఆ వచ్చే ఆదాయం కూడా రాదు. అదే 12టైర్ల లారీ ఓవర్ లోడ్‌తో వస్తే.. తక్కువ ధరకు విక్రయించినా రూ.10వేల నుంచి రూ.15వేల వరకు మిగులుతోంది. నిబంధనల ప్రకారం నడుచుకుంటున్న తమకు ఏమీ మిగలడం లేదని లారీల యజమానులు వాపోతున్నారు.

# గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో లైంగిక వేధింపుల కలకలం

గుంటూరు ప్రభుత్వ సాధారణ వైద్యశాల (జీజీహెచ్)లో ల్యాబ్ టెక్నీషియన్ డిప్లొమా కోర్సు చేస్తున్న కొందరు విద్యార్థినులు శిక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో పనిచేసే ఓ ఉద్యోగి వారి పట్ల లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. బ్లడ్ బ్యాంక్ ఉద్యోగి అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగికంగా వేధింపులకు గురి చేశాడని బాధిత విద్యార్థినులు గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సుందరాచారికి ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్పందించి ముగ్గురు అధికారులతో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ నివేదిక ఆధారంగా సదరు బ్లడ్ బ్యాంక్ ఉద్యోగిపై తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

# ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. 18 మంది మృతి

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గత సాయంత్రం జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మ ృతుల్లో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకుంటుండటంతో సందర్శించేందుకు భక్తులు పోటెత్తడంతో ఈ దురెటన జరిగింది. ప్రయాగ్‌రాజ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు 14వ నంబర్ ప్లాట్‌ఫాంపై ఉండటంతో కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. అయితే, కుంభమేళాకే వెళ్లే స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు కూడా అదే సమయంలో 12, 13, 14 నంబర్ ప్లాట్‌ఫ్లాంపై ఉండటంతో ఒక్కసారిగా రద్దీ పెరిగి తొక్కిసలాట చోటుచేసుకుంది. చతొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తొక్కిసలాటలో పలువురు మ ృతి చెందినట్టు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ధ్రువీకరించారు. రద్దీని అంచనా వేశామని, అయితే అంతా క్షణాల్లో జరిగిపోయింది రైల్వే పేర్కొంది. ఈ ఘటనపై అత్యున్నతస్థాయి విచారణకు ఆదేశించినట్టు తెలిపింది.

# ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు..

ఏపీలో త్వరలో తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి... ఉమ్మడి క ృషా?-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉభయ గోదావరి, ఉమ్మడి క ృషా?-గుంటూరు జిల్లాల నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా చంద్రబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఎన్నిక మనకు పరీక్ష వంటిదే... అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలి అని స్పష్టం చేశారు. నేతలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి 93 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం అందించారని... ప్రజల నమ్మకం నిలబెట్టుకునేందుకు నిత్యం పనిచేస్తున్నామని అన్నారు. వ్యవస్థలను చక్కదిద్ది, పాలనలో స్పష్టమైన మార్పు తెచ్చామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని, త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించామని చంద్రబాబు వెల్లడించారు.

# పీహెచ్‌సీలకు చుట్టాలుగా వైద్యులు!

**2-3 గంటలకు మించి ఉండని పరిస్థితి**

**డాక్టర్లు లేక రోగులకు తీవ్ర ఇబ్బందులు**

**సీసీ కెమెరాలున్నా పర్యవేక్షణ కరవు**

**డీహెచ్ ఆఫీసులో మూలనపడ్డ కమాండ్ కంట్రోల్ సెంటర్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 16** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) జిల్లా కలెక్టర్ ఇటీవల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంతోష్ విధులకు హాజరుకాలేదు సరికదా లీవు కూడా పెట్టలేదు. దాంతో కలెక్టర్ అతడిని సస్పెండ్ చేశారు. కొన్ని రోజుల క్రితం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని డిండి పీహెచ్‌సీని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్యూటీలో ఉండాల్సిన వైద్య సిబ్బంది లేకపోవడంతో ముగ్గుర్ని సస్పెండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మెజార్టీ పీహెచ్‌సీల్లో పరిస్థితి ఇలాగే ఉంది. వైద్యులు, వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావటం లేదు. వచ్చినా.. ఇలా వచ్చి, అలా వెళ్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో అయితే వారానికి ఒకటి రెండుసార్లు కూడా డాక్టర్లు పీహెచ సీలకు రావడం లేదు. వాస్తవానికి ప్రతీ పీహెచ్‌సీలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు ఉండాలి. కానీ, చాలా పీహెచ్‌సీల్లో రెండు మూడు గంటలకు మించి వైద్యులు ఉండటం లేదన్న విమర్శలున్నాయి. గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల్లోనైతే పరిస్థితులు మరీ అధ్వానంగా ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉదయం వేళనే ఆస్పత్రులకు వస్తారు. కానీ, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు లేకపోవడంతో వారు ఊళ్లల్లోని ఆం ఎంపీ వైద్యులనే ఆశ్రయిస్తున్నారు. ఈ పరిస్థితిని చూసి డాక్టర్లతో రోగులు గొడవ పెట్టుకుంటున్న సందరాలు కూడా ఉన్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లోని ఓ పీహెచ్‌సీకి వచ్చే ఓ మహిళా డాక్టర్‌తో రోగులు వాదనకు దిగారు. ఎప్పుడొచ్చినా మీరు ఎందుకు ఉండటం లేదని నిలదీశారు.

# నల్లమలలో పర్యాటకం పరుగులు !

**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 16** అబ్బురపర్చే పచ్చటి అందాలు.. ముచ్చట గొలిపే జలపాతాలు.. ఆహ్లాదపర్చే వాతావరణం.. అందమైన వన్యప్రాణులు.. ప్రముఖ శైవ క్షేత్రాలు.. ఇలా ప్రక ృతి రమణీయతతో కట్టిపడేసే నల్లమల ఇక పర్యాటకులకు స్వర్గధామం కానుంది. ఈ ప్రాంతాన్ని దేశంలోనే పెద్ద పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్రప్రభుత్వం ముందడుగు వేసింది. కేంద్రంకూడా ఇందుకు చేయూతనిస్తూ నల్లమలలోని అటవీ ప్రాంతం గుండా శ్రీశైలం వరకు రూ.7,700 కోట్ల వ్యయంతో హైవే ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని తలపెట్టడంతో నల్లమల రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నా యి. ఇందులో భాగంగా నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం బ్రాహ్మణపల్లి నుంచి మన్ననూర్‌లోని కుంచోనిమూల, దుర్వాసుల చెరువు, ఫర్హాబాద్, వటువర్లపల్లి, దోమలపెంట మీదుగా ప్రత్యేకంగా బ్రిడ్జిని నిర్మిస్తారు. క ృషా?నదిపై తీగల వంతెన నిర్మించి శ్రీశైలానికి ప్రత్యేక రహదారిని ఏర్పాటు చేస్తారు.

# మన దేశ సుప్రసిద్ధ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త. మేఘనాధ్ సాహా వారి సేవలు చిరస్మరణీయం

## మన భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే సేవలు చిరస్మరణీయం

**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి16** భారతదేశానికి చెందిన సుప్రసిద్ధ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త మేఘనాధ్ సాహా వర్ధంతి వరియు మన భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే వర్ధంతి సందర్భంగా మన భారతదేశానికి చెందిన సుప్రసిద్ధ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త నక్షత్రాలలో జరిగే మార్పులు, ఉష్ో?గ్రత, పీడనం లాంటి ఎన్నో ధర్మాల్ని ఆవిష్కరించే సమీకరణాలను కనుగొన్న శాస్త్రవేత్త మేఘనాధ్ సాహా వర్ధంతి సందర్భంగా మరియు మన భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే వారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు ఈ సందరరేగా సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను,

సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు.



# బీసీ కార్పొరేషన్ రుణాలు పార ధర్మకంగ పంపిణీ చేయాలి



## -ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు** ):బీసీ కార్పొరేషన్ రుణాలు పార ధర్మకంగ పంపిణీ చేయాలని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు . నంద్యాలజిల్లా వడ్డెర సంఘం కార్యాలయంలో బీసీల సమావేశం నిర్వహించారు బీసీ కార్పొరేషన్ రుణాలపై చర్ల వెంకటేష్ చర్చించడం జరిగింది ఆయన మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ రుణాలు బీసీ ప్రజలు పేదలు బిసి చేతీరుతుల దారి వారికి రుణాలపై చేసుకొని ఆర్థికంగా చేయూత నివ్వాలి అని అన్నారు కర్నూలు జిల్లాకు సుమారు 1673 ఈ నోట్లు నంద్యాల జిల్లాకు 2156 యూనిట్లు మంజూరయని తెలిపారు. కర్నూ జిల్లాకు 18 కోట్లు నంద్యాల జిల్లాకు 23 కోట్లు బడ్జెట్ కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కి ,బీసీ మంత్రి కి బీసీ సంఘాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు .రెండు లక్షల నుండి 5 లక్షల వరకు రుణం ఉంటుందని అన్నారు యూనిట్ ను బట్టి అమౌంటు ఉంటుందని బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ మంజూరు చేస్తారని బీసీ ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు .బీసీ రుణాలు ఎటువంటి రాజకీయం చేయకుండా బీసీ కార్పొరేషన్ అధికారులు మంజూరు చేసి బీసీ సంఘాల లకు న్యాయపరంగా అధికారులు చేతను ఇచ్చి తోడుగా అందించాలని బిసి లలిత ఐకమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా కావాలి అని అన్నాడు .ఈ సమావేశంలో సురేష్ వెంకటసుబ్బయ్య నాగరాజు రమణయ్య దుర్గయ్య పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం





## ఎస్వీఅర్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు,నంద్యాల సబ్ డివిజన్ ఎస్డిపిఓ ఎం. జావాలి అలోాన్స్,మార్గదర్శకత్వంలో, %దీ%.మల్లికార్జున గుప్త, సీఐ ట్రాఫిక్ నంద్యాల మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సహకారంతో రోడ్ సేఫ్టీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమం ఎస్వీఅర్ ఇంజనీరింగ్ కాలేజ్, నంద్యాలలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సుమారు 300 విద్యార్థులకు ట్రాఫిక్ ఉల్లంఘనలు, వాటి జరిమానాలు, ప్రమాదాల కారణాలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ప్రమాదాలు చాలా వరకు మానవ తప్పిదాల వల్లనే జరుగుతాయి అని అన్నిరకాలుగా వుంటాయో అని విద్యార్థులకు వివరించడంతో పాటు గోల్డెన్ అవర్ చికిత్స ప్రాముఖ్యత గురించి వివరించారు.హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రభుత్వ ప్రయోజనాలు, భాదితులకు ప్రభుత్వము తరుపునుంచి వచ్చే ప్రయోజనాలు రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన ఇతర కీలక అంశాల గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవర్చుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించాలని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ఈ అవగాహన కార్యక్రమం మంచి స్పందనను పొందింది మరియు రోడ్డు భద్రతపై బాధ్యతను పెంపొందించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం





## -డాక్టర్ హరినాథ్ రెడ్డి డాక్టర్ లక్ష్మీప్రసన్నల సేవలు ప్రశంసనీయం: డాక్టర్ రవి కృష?

## -300 మందికి ఉచిత వైద్య సేవలు

## -వందమందికి ఉచిత గుండె స్కానింగ్ పరీక్షలు, అందరికీ ఈసీజీ, షుగర్ పరీక్షలులి

## -మూడు లక్షల రూపాయల ఉచిత మందుల పంపిణీ

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 .పల్లె వెలుగు** ):నంద్యాల సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న నిర్వహణలో, నంద్యాల ఐఎంఏ వైద్యుల సహకారంతో,ఆదివారం సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ఆవరణలో షుగరు, బిపి,గుండె జబ్బుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందరరేగా డాక్టర్ హరినాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష? ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష? మాట్లాడుతూ నంద్యాల వైద్యులు సామాజిక సేవలో ఎప్పుడు ముందుంటారని, షుగరు, బిపి, గుండె, జబ్బులు ముందుగానే గమనించి చికిత్స చేయించుకోవడం ద్వారా ప్రాణాపాయం తప్పించుకోవచ్చని అన్నారు.శిబిరం నిర్వాహ కులు డాక్టర్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న వందలాది శిబిరాలు నిర్వహించారని, వైద్య శిబిరాలను ఒక యజ్ఞంలా నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు తరచూ నిర్వహిస్తామన్నారు.ఇండస్ గుండె ఆసుపత్రికి చెందిన ప్రముఖ గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ జహంగీర్ గుండె జబ్బుల జాగ్రత్తలు వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ జహంగీర్, ఫిజీషియన్ డాక్టర్ గోపి నందన్, సీనియర్ వైద్యులు డాక్టర్ రమణారెడ్డి,ఆసుపత్రి సిబ్బంది మధు, రాజేష్,ఖాదర్ ,సుశీల ,విమల వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు,శిబిరంలో చూపించు కోవడానికి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు. వైద్య శిబిరం విజయవంతం ఈ శిబిరంలో షుగర్ వైద్యులు డాక్టర్ హరినాథ్ రెడ్డి,డాక్టర్ గోపీ నందన్, స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ లక్ష్మీప్రసన్న, గుండెజబ్బుల నిపుణులు డాక్టర్ జహంగీర్, డాక్టర్ రమణారెడ్డి పాల్గొని 300 మంది రోగులను పరీక్షించి,అందరికీ షుగర్ పరీక్షలు,ఈసీజీ,100 మందికి 2డి ఎకో గుండె స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేసి, మూడు లక్షల రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

## సృష్టి క్రమానికి నిలయమైన జీవితం: 30 గుణపాఠాలు (ఎప్పటికీ గుర్తుండిపోయే ఉదాహరణలతో)

**1. గుండె స్పందన:** మన గుండె 72 సార్లు నిమిషానికి కొట్టుకోవాలి.
ఉదాహరణ: ఇది అధిగమిస్తే గుండెపోటు, తగ్గితే లోబీపీ.
**2. శరీర ఉష్ో?గ్రత:** 98.4ళీ%ఖీ% స్థిరంగా ఉండాలి.
ఉదాహరణ: అధికంగా ఉంటే జ్వరం, తక్కువైతే హైపోథర్మియా.
**3. బిపి:** 120/80 మాత్రమే.
ఉదాహరణ: అధిగమిస్తే హైపర్‌టెన్షన్, తక్కువైతే డిజ్జీనెస్.
**4. ఆహార సమతౌల్యం:** సమతుల ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం.
ఉదాహరణ: పోషకాలు లేనిది తింటే శక్తి తగ్గడం, అధికంగా తింటే ఒబేసిటీ.
**5. నిద్ర అవసరం:** రోజుకు 7-8 గంటలు.
ఉదాహరణ: తక్కువైతే మానసిక ఒత్తిడి, అధికమిస్తే అలసట.
**6. మెదడు శక్తి:** ఆలోచనలపై క్రమపద్ధతి.
ఉదాహరణ: ఒత్తిడి ఉంటే మానసిక అనారోగ్యం.
**7. శరీర నీటి శాతం:** 70% స్థిరంగా ఉండాలి.
ఉదాహరణ: తక్కువైతే డీహైడ్రేషన్.
**8. శ్వాస నిష్పత్తి:** ప్రతి నిమిషం 12-16 సార్లు.
ఉదాహరణ: అధికమైతే గుండె వేగం, తక్కువైతే శ్వాససమస్య.
**9. శక్తి వినియోగం:** శరీరానికి అవసరమైన శక్తి మాత్రమే వినియోగించాలి.
ఉదాహరణ: అధిగమిస్తే అలసట.
**వాహనాలకు సంబంధించిన క్రమశీలత**
**10. స్పీడ్ పరిమితి:** మితమైన వేగంతో ప్రయాణం.
ఉదాహరణ: అధిగమిస్తే ప్రమాదం, తక్కువైతే సమయం వృథా.
**11. ఇంధన వినియోగం:** 50-60 %ఎవజూష్ట% వద్ద అధిక మైలేజ్.
ఉదాహరణ: వేగం అధిగమిస్తే ఇంధన వ్యయం పెరుగుతుంది.
**12. టైర్ల ఒత్తిడి:** సరైన ప్రెషర్.
ఉదాహరణ: తగ్గితే ఇంధన వినియోగం పెరుగుతుంది.
**13. బ్రేకింగ్ డిస్టెన్స్:** సరైన వేగానికి తగిన దూరం.
ఉదాహరణ: వేగం అధిగమిస్తే ప్రమాదం.
**14. ఇంజిన్ ఉష్ో?గ్రత:** 90-100ళీ%జ.
%ఉదాహరణ: అధిగమిస్తే ఇంజిన్ దెబ్బతింటుంది.
**15. గేర్ వినియోగం:** స్పీడ్‌కు తగ్గ గేర్.
ఉదాహరణ: తప్పుగా మార్చితే ఇంజిన్ డ్యామేజ్.
**16. లైటింగ్ సిస్టమ్:** చీకట్లో సరైన లైట్లు వాడాలి.
ఉదాహరణ: తప్పు చేస్తే ప్రమాదం.
**17. ఇంధన ప్రమాణాలు:** సరైన ఇంధనం మాత్రమే వాడాలి.
ఉదాహరణ: నకిలీ ఇంధనంతో ఇంజిన్ సమస్యలు.
**18. ఎమిషన్ నియంత్రణ:** పారదర్శక మాపింగ్.
ఉదాహరణ: అధిగమిస్తే కాలుష్యం.
**19. రోడ్డు నిబంధనలు:** సరైన రూల్స్ పాటించాలి.
ఉదాహరణ: అవహేళన చేస్తే ప్రమాదం.
**సృష్టి క్రమం మరియు విశ్వ చలనాలు**
**20. భూమి భ్రమణం:** 1670 %ఎవ/ష్టతీ% వేగంతో భ్రమిస్తుంది.
ఉదాహరణ: వేగం తగ్గితే ప్రాణనష్టం.
**21. చంద్రుని ఆకర్షణ:** సముద్ర అలలు నియంత్రణ.
ఉదాహరణ: విపరీత ప్రభావం కలిగితే సునామీ.
**22. సూర్యుడి శక్తి:** వేడి స్థిరంగా ఉంటుంది.
ఉదాహరణ: అధికమైతే జీవనాశం.
**23. గ్రహాల కక్ష్య:** ఒక క్రమంలో తిరుగుతాయి.
ఉదాహరణ: క్రమం తప్పితే ప్రమాదం.
**24. ఆకుపచ్చ మండలం:** గాలిలో 21% ఆక్సిజన్.
ఉదాహరణ: తక్కువైతే ఊపిరాడక అనారోగ్యం.
**25. గాలి ప్రవాహం:** సరైన వేగంతో.
ఉదాహరణ: అధికమైతే తుపానులు.
**26. నీటి సమతౌల్యం:** సముద్రాలు, నదులు సరైన స్థాయిలో ఉండాలి.
ఉదాహరణ: అధికమైతే మహాప్రళయం.
**27. జీవ క్రమం:** జీవుల ప్రవర్తన ఒక క్రమంలోనే ఉంటుంది.
ఉదాహరణ: క్రమం తప్పితే ఆహార శ్రేణి దెబ్బతింటుంది.
**28. గ్రావిటేషన్ పిలుపు:** 9.8 %ఎ/రా.
%ఉదాహరణ: తగ్గితే, అధిగమిస్తే ప్రమాదం.
**29. కాల చక్రం:** ఎళీళీతువుల సమతౌల్యం.
ఉదాహరణ: లోపిస్తే వర్షాభావం లేదా వరద.
**30. క్రమశీల జీవితం:** ప్రతి జీవి నిర్దిష్ట క్రమంలో ఉండాలి.
ఉదాహరణ: క్రమం తప్పితే ప్రకృతి వైపరీత్యాలు తప్పవు.

**ముగింపు:** సృష్టిలో ప్రతి జీవి, వస్తువు నిర్దిష్టమైన క్రమంలోనే పనిచేస్తూ జీవనానికి సార్థకతను ఇస్తాయి. ఆ క్రమానికి లోపం జరిగితే ప్రాణ నష్టం, ప్రకృతి వైపరీత్యాలు తప్పవు.
**"క్రమం పాటిస్తే జీవితం అదుతేం. క్రమం తప్పితే సమస్యలు అనంతం!**

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు బీ ఎస్సై పీరయ్య



**సిరివెళ్ల పల్లె వెలుగు** సిరివెళ్ల మండలం కేంద్రం లోని ఎస్సీ కాలనీలో రోడ్ మార్చ్, మరియు కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు. గొడవలకు అల్లర్లకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని సిరివెళ్ల ఎస్ఐ చిన్న పేరయ్య పేర్కొన్నారు. ఈరోజు సిరివెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సిరివెళ్ల,రుద్రవరం ఎస్ఐలు చిన్న పీరయ్య,వరప్రసాద్ లు స్పెషల్ పార్టీ మరియు పోలీసు సిబ్బందితో కలిసి రోడ్ మార్చ్ నిర్వహించి అనుమానితుల ఇళ్లలో సోదాలను మరియు అనంతరం కాలనీలోని యువకులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్ఐ చిన్న పిరయ్య మాట్లాడుతూ శాంతిభద్రతలకు విభాగం కలిగించే వారిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిగ ఉంచడం జరుగుతోందని అన్నారు. గొడవలకు,అల్లర్లకు పాల్పడే వారిని ఎట్టి పరిస్తితిలో ఉపేక్షించేది లేదని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే అలాంటి వారు వివరాలను పోలీసు వారికి, అందజేయాలని అనాగరిక దురాచారాలకు దూరంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు ఎస్సీ కాలనీ పెద్దలు,యువకులు సిరివెళ్ల గ్రామ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర తదితరులు పాల్గొన్నారు...

# శ్రీకృష్ణదేవరాయలు గొప్ప పరిపాలనాధ్యక్షుడు

## మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ భాష

## ఘనంగా శ్రీకృష?దేవరాయల 534 వ జయంతి వేడుకలు

కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు స్థానిక నగరంలోని శ్రీక ృష?దేవరాయ సర్కిల్ (క ృష? థియేటర్) వద్ద శ్రీక ృష?దేవరాయల కాంస్య విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీక ృష?దేవరాయల విగ్రహానికి మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, కడప నగరం కే.సురేష్ బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష మాట్లాడుతూ%ొ%శ్రీక ృష?దేవరాయల 534 వ జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళర్పించడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశ చరిత్రలో మధ్యయుగ రాజుల్లో శ్రీక ృష?దేవరాయలు మహా కీర్తి శాలిని పేర్కొన్నారు. ఆయన పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూ మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. అలాంటి రాజనీతిజ్ఞుడు, సాహితీ సమారంగణ సార్వభౌముడు తెలుగు భాష కోసం పాటుపడటం మనకెంతో గర్వకారణమన్నారు. అంతే కాకుండా తన పరిపాలనలో వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చెరువులు, కుంటలను తవ్వించడం, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసి దేశవ్యాప్తంగా ప్రపంచ చరిత్రలో ఖ్యాతి గడించారన్నారు. శ్రీ క ృష? దేవరాయలు అనేక రకాలుగా ప్రజలకు సేవలంచింది ఆదర్శంగా నిలిచిన ధీరుడన్నారు. తెలుగు ఖ్యాతిని దేశ వ్యాప్తంగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా వ్యాపింప చేసిన ఉన్నతమైన వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా దేశభాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన మహానుభావుడని అన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చిన తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించారన్నారు. ఆయన పరిపాలనలో ప్రజలందరూ సుఖశాంతులతో మెలిగారన్నారు. శ్రీక ృష?దేవరాయల సేవలను స్మరించుకుంటూ మనమంతా ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మలకుంట శివశంకర్, అమరప్ప, రాము,యానాదయ,కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు ఐస్క్రీమ్ రవి, మహమ్మద్ షఫీ, మల్లికార్జున కిరణ్, బసవరాజు, శ్రీరంజన్ రెడ్డి, రామచంద్రయ్య, రామ్ లక్ష్మణ్ రెడ్డి,లక్ష్మయ్య, జిలాన్, ఆరీఫ్, రెడ్డి ప్రసాద్, గంగరాజు,బాలకొండయ్య,నాయకులు దాసరి శివ, తోటా క ృష?, దేవి రెడ్డి ఆదిత్య, రమేష్ రెడ్డి, సుదర్శన్ రాయల్, భాస్కర్,రామ్మోహన్ రెడ్డి, వెంకట్ సుబ్బయ్య, జయచంద్రారెడ్డి, కంచుపాటి బాబు,అబ్దుల్ రఫ్,అబ్దుల్ సుభాన్, అమరేశ్వర్ రెడ్డి,రమేష్, అర్జున్, బాదుల్లా, రాయల్ బాబు, గులాం గౌస్, శంకరాపురం సింధు, సాయిబాబా, ఎం రాజగోపాల్, విజయ్ గౌడ్,మురళి, శ్రీరాములు,బన, ఎల్లారెడ్డి,గురు ప్రసాద్, ఆమంచి రాజేష్,మహిళా నాయకురాలు టి పి సుబ్బమ్మ పత్తి రాజేశ్వరి, మరియలు, రత్నకుమారి, ఉమామహేశ్వరి, స్వర?కుమారి, మల్లేశ్వరి, మేరీ, రామలక్ష్మమ్మ, సుజిత, శ్వేత, శివమ్మ, నాయకులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# రోజు తప్పకుండ స్నానం చేయాలి

మంత్రాలయం ఫిబ్రవరి16 పల్లె వెలుగు (ప్రతినిధి) తన భర్త రోజూ స్నానం చేయక పోవడంతో దుర్వాసన భరించలేక ఓ మహిళ డైవర్స్‌కు సిద్ధమైంది. పెళ్లైన 40 రోజులకే ఆమెకు విసుగొచ్చి విడాకులు కోరుతూ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ను ఆశ్రయించింది. మహిళ చెప్పిన కారణం విని అక్కడి సిబ్బంది కూడా షాకైపోయారు. ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాలో ఈఘటన వెలుగు చూసింది మహిళ ఫిర్యాదు ప్రకారం, ఆమె భర్త నెలకు ఒకసారో రెండు సార్లో మాత్రమే స్నానం చేస్తాడట. దీంతో, అతడి శరీర దుర్గంధం భరించలేక పోతున్నానని ఆమె వాపోయింది. ఇంత అపరిశుభ్రంగా ఉండే వ్యక్తితో కలిసి ఉండలేనని స్పష్టం చేసింది. అసలేం జరిగిందని యువతి భర్తను ప్రశ్నించగా అతడి సమాధానం అధికారులను ఆశ్చర్యపరిచింది. తాను నెలకు ఒకటో రెండో సార్లు మాత్రమే స్నానం చేస్తానని అతడు ఎటువంటి సంకోచం లేకుండా అంగీకరించాడు. వారానికి ఒకసారి ఒంటిపై గంగాజలం జల్లుకుని అక్కడితో సరిపెడతానని అన్నాడు. అయితే, తమకు పెళ్లైన తరువాత భార్య పోరు పడలేక 40 రోజుల్లో ఆరు సార్లు స్నానం చేశానని మాత్రం చెప్పాడు. పెళ్లైన కొన్ని రోజులకే నవదంపతుల మధ్య ఈవిషయంలో తగాదాలు మొదలయ్యాయని కన్సెలర్ మీడియాకు తెలిపారు. ఈ గొడవలు భరించలేక యువతి తన పుట్టింటికి వెళ్లిపోయిందని చెప్పారు. ఆతరువాత భర్త కుటుంబంపై వారు కట్నం వేధింపులకేసు కూడా పెట్టారని అన్నారు. డైవర్స్ కావాలని డిమాండ్ చేసినట్టు వెల్లడించారు. అయితే, ఈ విషయంలో పోలీసులు కూడా జోక్యం చేసుకోవడంతో ఆభర్త రోజూ స్నానం చేసేందుకు ఓకే చెప్పాడు. అయితే, భార్య మాత్రం అతడితో కలిసుండేది లేదని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఈనెల 22న మరోసారి కౌన్సెలింగ్‌కు రావాలని కౌన్సెలింగ్ సెంటర్ వారు ఆదంపతులకు సూచించారు.

# చిదంబర రహస్యం

మంత్రాలయం ఫిబ్రవరి16 పల్లె వెలుగు (ప్రతినిధి)చిదంబర రహస్యానికి ప్రాముఖ్యత అలౌకికమైన నాటరాజ స్వరూపం చిదంబరం ఆలయంలోని ప్రధాన దేవత నాటరాజ స్వామి (శివుడు). అయితే ఇది సాధారణ శివాలయంలా కాకుండా, ఆకాశ లింగం అనే ప్రత్యేకతను కలిగి ఉంది. రహస్య స్థలం. ఆలయంలోని గరగే ృహంలో ఒకమూలలో ఒక తెర ఉంటుంది, ఇది కొన్ని ప్రత్యేక సందరాల్లో మాత్రమే తీసివేయ బడుతుంది. తెరతీసినప్పుడు లోపల భగవంతుని విగ్రహం కనిపించదు అందుకు బదులుగా ఖాళీస్థలం ఉంటుంది, దీనిని ఆకాశ తత్వం, సూక్ష్మతత్వం ఇది శివుని నిరాకార స్వరూపాన్ని మరియు ఆధ్యాత్మిక సత్యాన్ని సూచిస్తుంది. దేవుడు అనుభవించగలిగేది కానీ కళ్ళకు కనిపించదని చెప్పే సారాంశాన్ని ఇందులో చూడొచ్చు.చిదంబర రహస్యం యొక్క తాత్త్విక అర్థం. దైవత్వం ఆకారంలో ఉండాల్సిన అవసరం లేదు నిజమైన పరమాత్మతత్వం నిరాకారమైనదని తెలియ జేస్తుంది. మనసులోనే పరబ్రహ్మం భగవంతుడు మన లోపలే ఉన్నాడని, బయట వెతికే అవసరం లేదని సూచిస్తుంది. మాయ జ్ఞానం అనే తెరతో కప్పబడిన ఈ లోకం, నిజమైన ఆత్మజ్ఞానం లభించినపుడే స్పష్టంగా తెలుస్తుంది. నేటి సందరరేలో "చిదంబర రహస్యం" వాడుక ముగింపు. చిదంబర రహస్యం అంటే భగవంతుని అసలైన స్వరూపం మన లోపలే ఉందని తెలియజేసే తత్వం. ఇది మానవ జీవితంలో ఉన్న గూఢార్థాలను కూడా సూచించ గలదు. ఈరహస్యం తెలిసిన వాడు జ్ఞానోదయం పొందుతాడనే భావన ఉంది.

# అయ్యప్ప స్వామి భక్తులకు శుభవార్త.. ఇక 18 మెట్లు ఎక్కగానే స్వామి వారి నిజ దర్శనం





శబరిమలై చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు భక్తుల సౌకర్యార్థం కొత్త డిజైన్ రూపొందించిన అధికారులు 1989లో ఏర్పాటు చేసిన బ్రిడ్జి కూల్చివేత ఇకపై 18 మెట్లు ఎక్కగానే నేరుగా సన్నిధానంలోకి అనుమతి స్వామిని నిమిషంపాటు దర్శించుకునే వెసులుబాటు శబరిమల ఆలయ అభివృద్ధిలో భాగంగా అధికారులు నూతన డిజైన్ రూపొందించారు. ఇందులో భాగంగా సన్నిధానం చుట్టూ ఉన్న ఫ్లైఓవర్‌ను తొలగించనున్నారు. దీంతో ఇకపై ఇరుముడితో వెళ్లే భక్తులు పవిత్రమైన 18 మెట్లు ఎక్కగానే స్వామి సన్నిధిలోకి అనుమతిస్తారు. ఇప్పటి వరకు పదునెట్టాంబడి ఎక్కగానే భక్తులను ఎడమవైపునకు మళ్లించేవారు. అక్కడి నుంచి 500 మీటర్ల దూరం ఉండే ఫ్లై ఓవర్ మీదుగా సన్నిధానం చేరుకోవాల్సి వచ్చేది. ఇప్పుడీ వంతెనను తొలగించనుండటంతో మెట్లు ఎక్కగానే స్వామిని దర్శనం చేసుకోవచ్చు. మార్చి 14న మీనమాస పూజల కోసం అయ్యప్ప ఆలయాన్ని తెరవనున్నారు. అప్పుడు ఇరుముడితో వెళ్లే భక్తులు 18 మెట్లు ఎక్కగానే నేరుగా ధ్వజ స్తంభానికి ఇరువైపులా రెండు లేదంటే నాలుగు లైన్లు దారిలోకి అనుమతిస్తారు. అక్కడి నుంచి నేరుగా బలికల్పుర (కణిక్కవంచి-నైవేద్య పాత్ర) మీదుగా ఎదురుగా ఉండే అయ్యప్ప సన్నిధికి చేరుకోవచ్చు. ప్రస్తుతం ఫ్లై ఓవర్ దిగాక అయ్యప్ప సన్నిధి ఎడమవైపు నుంచి దర్శనానికి అనుమతించేవారు. దీనివల్ల సన్నిధానానికి ఎదురుగా వచ్చినప్పుడు మాత్రమే రెండుమూడు సెకన్లపాటు స్వామి దర్శనం లభించేది. రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో స్వామి దర్శనం ఆ మాత్రం కూడా దక్కేది కాదు. తాజా డిజైన్‌తో కణిక్కవంచి నుంచి వెళ్తే 30 సెకన్ల నుంచి నిమిషం పాటు అయ్యప్పను దర్శించుకునే అవకాశం లభిస్తుంది. శబరిమలలో ప్రస్తుతం కుంభమాస పూజలు జరుగుతున్నాయి. ఈ నెల 21 వరకు ఆలయం తెరిచే ఉంటుంది. భక్తుల రద్దీని నియంత్రించేందుకు 1989లో ఏర్పాటు చేసిన బ్రిడ్జిని తొలగించే పనులు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి.

# అత్తలేని కోడలుత్తములారా ?

# కోడల్లేనిఅత్త గుణవంతురాల ?

మంత్రాలయం ఫిబ్రవరి16 పల్లె వెలుగు (ప్రతినిధి) ఈరోజుల్లో అత్తలు అలా ఉండటం లేదని నా అభిప్రాయం కోడళ్ళని కూతుర్లులానే చూసు కుంటున్నారు మీరేమంటారు ? గుర్తుండి ఘంటసాల మాస్టారు ఒక ప్రైవేటు ఆల్బమ్ లో ఈపాట పాడారు. అత్తలేని కోడలు ఉత్తమురాలు, కోడలులేని అత్త గుణవంతు రాలు.ఇపుడు ప్రశ్నకు వస్తే. అత్తగారు కోడలిగారికి ప్రథమ విమర్శకురాలు. ఒక రకంగా ఆమె కోడలు చేసిన పనిని విమర్శనాత్మకంగా చూస్తుంది. కోడలు వేరే ఇంటిలో వేరే పద్ధతులు నేర్చుకొని వస్తుంది. ఇంకా ఆమె అక్కడ పూర్తి స్వతంత్రురాలు. తల్లి చాటు బిడ్డ. తండ్రికి గారాల పట్టి. అందువల్ల కాఫీ తాగి స్నానానికి వెళ్ళటం, వంట చేసేప్పుడు రుచి చూడటం వగైరాలు. ఇవి తల్లి మందలించి ఊరుకుంటుంది. కానీ అత్తగారికి నచ్చక పోవచ్చు. అత్తగారికి కోడలు పొద్దున్నే లేచి స్నానం చేసిన తరువాత పూజ అయ్యాక కాఫీ తాగాలి,వంట చేసేప్పుడు జాగ్రత్తగా చేయాలి గాని, ఉప్పు సరిపోయిందా లేదా అని రుచి చూడటం లాటివి నచ్చవు. ఆమె చేస్తే అది అవసరం అనుకోండి. ఎందుకంటే ఉప్పు కాషాయం అయితే ఆమె కొడుకు అలుగుతాడు కదా. దాంతో ఆమె సహజంగా ఇవేమీ పద్ధతులు అని విమర్శిస్తుంది. అంతటితో ఊరుకోకుండా పక్కవాళ్లకు ఎదురువాళ్లకు చెప్తుంది. దాంతో కోడలు గారు పద్ధతి తెలియని మనిషి అని గడుగ్గాయి అని ఇరుగు పొరుగు అనుకుంటారు. అదే అత్తగారు లేరనుకోండి, కోడలు గారు పక్కవాళ్లకు ఆమె చేసిన స్వీట్, హాట్ ఇచ్చి రుచి చూడండి అంటుంది. వాళ్ళు అబ్బా ఈమె ఎంత మంచిది, ఎంత ఉత్తమురాలు అందరికి అన్ని ఇస్తుంది, అరమరికలు లేకుండా ఉంటుంది. అని ప్రశంసా పత్రం ఇస్తారు. వాళ్లకు కోడలు స్నానం చేసి స్వీట్ చేసిందా లేక పూజ అయ్యాక దేవుడికి నైవేద్యం పెట్టిందా అనే విషయాలు అవసరం లేదు, అవి చెప్పటానికి అత్తగారు ఏమో అక్కడ లేకపోయే. ఇంకా కోడలు లేని అత్త గుణవంతురాలు ఎందుకంటే. ఆమె గురించి చెప్పేందుకు కోడలు లేదు.ఆమె వయస్సు పెద్దరికం వల్ల అందరికి వడియాలు పెట్టేపుడు పిండి గుడ్డ పైన వేయలా లేక పేపరు పైన వేయలా అనే విషయాలు చెప్తుంది. ఇంకా అడిగితే, కోడలిని ప్రతిదానికీ అరవకూడదని, పాపం వేరే ఇంటి నుంచి వచ్చి నేర్చు కోవటానికి సమయం పడుతుందని చెప్తుంది. (అంటే ఆమెకు కోడలులేదుగా, పక్క వాళ్లకు చెప్పటమే కదా) దాంతో పక్క వాళ్ళ కోడలు అబ్బా ఈమే ఎంత మంచిది, ఎంత సహనసంపద ఉంది, ఎంత గుణవంతురాలు మాఅత్తగారు కూడా ఉంది ఎందుకు, సూర్య కాంతిని జిరాక్స్ కాపీ అనుకుంటుంది. అదో పెద్ద అధ్యాయం అండీ. మనం ఎక్కువ రాస్తే, అత్తగార్లు, కోడలు గార్లు ఒక్కటై మన మీద దాడి చేస్తారు. బ్రహ్మచారి వెధవ నీకు ఏమి తెలుసురా, మా అత్త ఎంత గయ్యాళి అనో, లేక మా కోడలు మావాడ్ని కొంగున కట్టుకొని ఎలా ఆడిస్తుందో తెలుసా అనో లేకుంటే మాఅత్తగారు మాఅమ్మకంటే మంచిది, మాఅమ్మ అయినా అరిచింది కానీ అత్త ఏమి అనలేదు, అని మాకోడలు లేక పోతే నా కోడుకు మాకు నీళ్లు కూడా ఇచ్చే రకం కాదు. కోడలు మంచితనం వల్లే మేము హాయిగా ఉన్నాం అనో ఇలా దాడికి అవకాశం ఉంది. అందుకని ఈసమాధానానికి ఇంతటితో స్వస్తి.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మనవడి వివాహ రిసెప్షన్ కు హాజరైన మంత్రి నారా లోకేష్



నెల్లూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనవడి వివాహ రిసెప్షన్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని స్వర?భారత్ ట్రస్ట్ ప్రజామందిరంలో ఏర్పాటుచేసిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై వధూవరులు యిమ్మణి? విష?, సాత్వికలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు ఈ సందరరేగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మార్గ మధ్యంలో తనని కలవడానికి వచ్చిన ప్రజలు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి వారి నుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వైయస్సార్ జిల్లా పేరును

# వైఎస్సార్ కడప జిల్లాగా మార్చాలి

## -డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

వేంపల్లి పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 16:- వైయస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా నామకరణము చేయాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ఆదివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ క్రీస్తు శకం 1808 లో కడప జిల్లా ఏర్పాటయిందన్నారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి నిలయమైన తిరుమలకు తొలి గడప కడప.అందువల్ల జిల్లాకు కడప జిల్లా అని పేరు పెట్టడం జరిగింది.క్రీస్తు శకం 2010 వరకు జిల్లాను కడప జిల్లా అనే పిలిచేవారు. 19-8-2005 న ఇంగ్లీష్ లో %జబఎఝజూఖప్ట% బదులు %ఖుఝజూఖ% అని స్పెల్లింగ్ మార్చడం జరిగింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం 8-7-2010 న ఆయన జ్ఞాపకార్థం కడప జిల్లా పేరు మార్చి వైఎస్సార్ జిల్లా అని పేరు పెట్టడం జరిగింది. అప్పుడే వైఎస్సార్ కడప జిల్లా అని పేరు పెట్టివుంటే సరిపోయేది. కానీ దురద ృష్ట వశాత్తూ కడప అనే పేరును పూర్తిగా తొలగించడమయింది.ఈ చర్య వేంకటేశ్వర స్వామి కి అపచారం చేయడమే అవుతుంది. క్రీస్తు శకం 1792 లో నెల్లూరు జిల్లా ఏర్పాటయింది.2008 జూన్ 4 న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అని పేరు మార్చడం జరిగింది.కానీ నెల్లూరు పేరును కొనసాగించడం జరిగింది.2022 ఏప్రిల్ 4 న కోనసీమ జిల్లా ఏర్పాటయింది.2022 ఆగష్టు 2 న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కొన సీమ జిల్లా అని పేరు పెట్టడం జరిగింది .కానీ కోనసీమ పేరును కొనసాగించడం జరిగింది.అదేవిధంగా వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లా గా మారిస్తే అటు వేంకటేశ్వర స్వామి కి గుర్తుగా,ఇటు రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థంగా వుంటుంది.కాబట్టి వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మార్చాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అవినీతి అధికారుల పై మండిపడ్డ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్..

## అవినీతి చేస్తే నేనే స్వయంగా ఏసీబీకి పట్టిస్తా.: ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా అధికారుల అవినీతిపై బాధితులు నన్ను ఆశ్రయిస్తున్నారు... అవినీతి చేసి వైసిపి పార్టీ 11 సీట్లకు పరిమితమైంది.. కొందరు అధికారులు బాగా పనిచేస్తున్నారు. కొందరు మాత్రమే అవినీతికి పాల్పడుతున్నట్టు ఉన్నది.. అవినీతి అధికారులకు మీడియా ద్వారా ఇదే ఫైనల్ వార్నింగ్ అధికారులకు జీతం వస్తేనే కుటుంబం సంతోషంగా ఉంటుంది.. అవినీతి కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు జరుగుతుంది.. నా నియోజకవర్గంలో నేను అవినీతి చేయను,అధికారులు అవినీతికి పాల్పడితే ఒప్పుకునేది లేదు.. రెవిన్యూ ,పోలీస్ ,హెల్త్ ,హౌసింగ్, విద్యుత్ ,పంచాయతీరాజ్ ,ఎక్సైజ్ ,ఇరిగేషన్ ,ఆర్డబ్ల్యూఎస్ ,మున్సిపల్ ,రిజిస్ట్రేషన్ శాఖల అధికారులుఅవినీతికిపాల్పడుతున్నారని తెలిసింది వారికీ ఇదే నా ఫైనల్ వార్నింగ్.. తొలగిస్తజి అవినీతికి పాల్పడితే లంచం అడిగిన ప్రజల ద్వారానే ఏసీబీకి పట్టిస్తా.. చౌక దుకాణ డీలర్లు బ్యాక్లాగ్ ఉన్నప్పుడు బియ్యాన్ని ఎందుకు తీసుకున్నారు.. ప్రజలకు పూర్తిస్థాయిలో బియ్యాన్ని సరఫరా చేయాలి,లేదంటే డీలర్ గా తొలగిస్తా. అధికారులు అంటే నాకు అమితమైన అభిమానం.. అవినీతికి పాల్పడవద్దని చెబుతున్నా జాగ్రత్తగా ఉండండి.





# నెట్టేకల్ గ్రామంలో శివ స్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ఆదోని ప్రతినిధి,ఫిబ్రవరి16, పల్లె వెలుగు ఆదోని మండలంలోని నెట్టేకల్ గ్రామంలో శివ స్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఆదివారం ఉదయం గ్రామంలోని కొండపై వెలసిన శివాలయం, ఆంజనేయ స్వామి దేవాలయంలో శివ స్వాములు గ్రామం మొత్తం అన్నదాన కార్యక్రమం భక్తుల మధ్య చేపట్టారు.



ముందుగా శివుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు,రామంజి స్వామి,అమ్మరేశ్ గౌడ్,శివ స్వాములు...బలిజ చంద్ర శేఖర్, బసవరాజు,ఈరన్న,మహేష్ యాదవ్,రాం సింగ్,హీరాసింగ్, దేవేంద్ర రెడ్డి,గొల్ల శేఖర్,దస్తగిరి, నాగరాజు,రఘు సింగ్,నాగిరెడ్డి, బలిజ శేఖర్,అమ్మరేశ్ గౌడ్,ఈరన్న గౌడ్,విజ్జి సింగ్, అయ్యన్న ,మహేష్,రామంజి,మంజు,బోయ వీరేశ్, రవి,తిమ్మ రెడ్డి, వీరభద్ర, తదితర శివ స్వాములు పాల్గొన్నారు..



# పల్లవోలులో పొగాకు బ్యారన్ దగ్ధం.

## సుమారు 5లక్షలుమేర ఆస్తి నష్టం.

మర్రిపాడు ఫిబ్రవరి 16 పల్లె వెలుగు : మర్రిపాడు మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో ఆదివారం నాడు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో చీర్ల ఇంద్రమ్మ అనే మహిళా రైతుకు చెందిన పొగాకు బ్యానర్ దగ్ధమవ్వింది.. పొగాకు ఆకులు గొట్టాలపై పడి ఈ ఘటన ఘటన చోటు చేసుకోగా బాధితులు మర్రిపాడు అగ్నిమాపక సిబ్బందికి



సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు 5లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం మరియు టోబాకు అధికారులు తమకు న్యాయం చేయాలని భాధితుతురాలుచీర్ల ఇంద్రమ్మ వేడుకుంటుంది.

# బి.అగ్రహారంలో సీతారాముల దేవస్థాన ప్రారంభోత్సవం..





**అట్టహాసంగా సీతారాముల, ఆంజనేయుని విగ్రహ ప్రతిష్ట.. ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి అనీల్ కుమార్ యాదవ్, జడ్పిటిసి రాపూరు వెంకటసుబ్బారెడ్డి.**

అనంతసాగరం ఫిబ్రవరి 16 పల్లె వెలుగు : అనంతసాగర మండల పరిధిలోని బొమ్మ వరం పంచాయతీలోని బి.అగ్రహారం గ్రామంలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గ్రామం నడిబొడ్డున సీతారాముల వారి నూతన దేవస్థానం అంగరంగ వైభవంగా నిర్మించి వేద పండితుల వేదమంత్రాల నడుమ సీతారాముల వారి శిలా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ మరియు అనంతసాగరం జడ్పిటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేయబడిన దేవాలయంలో విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి ప్రతి ఇంటి నుండి స్వామివారికి ప్రత్యేక పూజలను అందించి తదుపరి హోమాల..కంకణాలతో..కొంతమంది దంపతులచే కార్యక్రమాలు నిర్వహించి ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారి శిలా ప్రతిష్ట మహోత్సవం ఏర్పాటు చేశారని .. అదేవిధంగా శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ శిలా ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో ఎంపీటీసీ అక్కలరెడ్డి కొండారెడ్డి,వైసీపీ నాయకులు అక్కలరెడ్డి నారాయణ రెడ్డి, అక్కలరెడ్డి రమణారెడ్డి,అక్కలరెడ్డి భాస్కర్ రెడ్డి,అక్కలరెడ్డి అంకిరెడ్డి, వైసీపీ యువత అధ్యక్షులు పాళెం మధు,గూడూరు క ృష? రెడ్డి మరియు గ్రామ ప్రజలు






## పరిశుద్ధ బాల యేసు చర్చ్ ను సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు ):నంద్యాల స్థానిక 8 వార్డు ఉప్పరపేటలో నందు వెలసిన పరిశుద్ధ బాల యేసు చర్చ్ ను సందర్శించి అందులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ యేసు క ృపా అందరిపై ఉండాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగేలా అందరినీ ఏసుప్రభు ఆశీర్వదించాలని నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధన నందు ఫిరోజ్ పాల్గొన్నారు .. ఈ కార్యక్రమంలో 8 వార్డు ఇన్చార్జ్ ఉప్పరి సురేష్ కుమార్, సుబ్బి, బూత్ ఇన్చార్జ్ లు, మరియు బాల యేసు కుటుంబ సభ్యులైనటువంటి స్వామినాథం, జాన్, జోజి, శీను, గురవయ్య, ఉదయ్, మహేష్, సుధీర్, వంశీ, శీను, నాగార్జున,రాజు,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ది పర్ఫెక్ట్ హైదరాబాది దమ్ బిర్యాని హోటల్ ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు ):నంద్యాల స్థానిక పద్మావతి నగర్ నందు సుద్దులపేట రోడ్డు క ృష? మందిరం దగ్గర నూతనంగా కొమ్ము విశ్వనాథ్ మరియు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ది పర్ఫెక్ట్ హైదరాబాది దమ్ బిర్యాని హోటల్ ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , జనసేన నంద్యాల సమన్వయకర్త పిడతల సుధాకర్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో నాణ్యతతో కూడిన క్వాలిటీ బిర్యాని ని ప్రజలకు అందివ్వడానికి నూతనంగా బిర్యాని హోటల్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని మీరు ఇలాగే దినదినాభివృద్ధి చెందుతూ మరెన్ని హోటల్ ఏర్పాటు చేయాలని మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు . అనంతరం అతిథులను హోటల్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొమ్ము రామమురళి , కొమ్ము జగన్ ప్రసాద్ , కొమ్ము శ్రీహరి ,కొమ్ము నాగిశెట్టి , రాచమల్ల రాజశేఖర్ , చిమ్మ మణికంఠ , గాజుల శ్రీనివాసులు , పల్లెసుబ్బయ్య , వైవీ క ృష? , రాచమల్ల శ్రీధర్ , కామిని మల్లికార్జున ,దండి శ్రీనివా సులు , బాల అకాడమీ రవీంద్రనాథ్ , చింతల నాగకుమార్ , తోటరామయ్య , గుద్దేటి వెంకటేశ్వర్లు ,తోట వెంకటేశ్వర్లు , వడ్డే సుబ్బరాయుడు , దూదేకుల దస్తగిరి , జగడం నాగేష్ , సంఘ శ్రీనివాసులు , గూడూరు సుధాకర్ ,కొప్పుల సుబ్బారెడ్డి , మంజుల సుబ్బరాయుడు , ఇసుక చాంద్ మరియు తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.



**కమిషనర్ ఎన్.మౌర్య**

తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుపతి నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలోని స్కావెంజర్స్ కాలనీలో జరుగుతున్న పారిశుద్ధ్య, సుందరీకరణ పనులను ఆదివారం మధ్యాహ్నం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇటీవల వార్డుల్లో తనిఖీల్లో భాగంగా స్కావెంజర్స్ కాలని పరిశీలించాలని అన్నారు. అక్కడి ప్రజల వద్ద సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా అన్ని ఇండ్లకు అందమైన చిత్రాలను వేయిస్తున్నామని అన్నారు. అలాగే డ్రైనేజీ కాలువలు సరిగా లేవని, త్రాగునీరు



సకాలంలో సరఫరా చేయించాలని కోరారని అన్నారు. డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు



చేపడుతున్నామని అన్నారు. స్కావెంజర్స్ కాలని ని ఒక అందమైన కాలనీగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అలాగే నగరంలో కూడా పలు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు చేస్తున్నామని, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తున్నామని అన్నారు. తాము చేసే పనులకు ప్రజలు కూడా సహకరిస్తే నగరాన్ని మరింత సుందరంగా, పరిశు భ్రంగా మార్చేందుకు వీలుంటుందని అన్నారు. ప్రజల సహకారంతో స్వచ్ఛసర్వేక్షన్ లో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని అన్నారు. కమిషనర్ వెంట డి.ఈ. రాజు, తదితరులు ఉన్నారు.

## రేపు కీలక పనులకు మంత్రి శంకుస్థాపన

కర్నూలు పల్లె వెలుగు .... కర్నూలు నగరానికి సంబంధించి కీలకమైన అభివ ృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యేలు గౌరు చరిత, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 11 గంటలకు అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రం వద్ద నగరంలో నీటి ఆధునిక వ్యవస్థ నిర్వహణకు సంబంధించి రూ.4.62 కోట్లతో సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్ (స్కాడ) నిర్వహణ కేంద్రం, అనంతరం స్వఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 3 శుభ్రం చేసే యంత్ర వాహనాలను ప్రారంభించనున్నారు. అలాగే 22.00 కోట్ల రూపాయలతో జగన్నాథ గట్టుమీద నూతనముగా ఏర్పడిన %×.×.×.ు.ణవీ% కాలేజీకు తాగునీరు సరఫరాకు సంబంధించి వీకర్ సెక్షన్ కాలనీ పుచ్చలపల్లి సుందరయ్య పార్క్‌లో శంకుస్థాపన చేయనున్నారు.

## నెరవాటి టి బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారుల ప్రతిభ




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు :నంద్యాల పట్టణంలోని నెరవాటి బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు, రాష్ట్రస్థాయిలో ప్రఖ్యాతి కాంచినట్లు నెరవాటి బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వాహకులు, శ్రీనివాస గుప్తా, నెరవాటి వినోద్ కుమార్, నెరవాటి చిన్న లక్ష్మయ్యలు మరియు కోచ్ సాయినాథ్ రెడ్డి, చిన్న లు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గడ్డం లికిత్ కరుణాకర్ రావు గత నెల వైజాగ్ లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో పాలిటెక్నిక్ ఐపీఎస్ జీఎం గేమ్స్ రాష్ట్రస్థాయిలో దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలో గడ్డం లికిత్ కరుణాకర్ రావు వెండి పతకం సాధించారు. అలాగే సౌజోన్ కు సెలెక్ట్ అయ్యారు.గడ్డం చైత్రికారావు గత నెల మలికిపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు, గడ్డం చైత్రిక రావు క కాంస్య పథకం సాధించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీనివాస గుప్తా ,నెరవాటి వినోద్ కుమార్ ,నెరవాటి చిన్న లక్ష్మయ్యలు మరియు కోచ్ సాయినాథ్ రెడ్డి చిన్న లు ఆదివారం సమావేశం నిర్వహించి క్రీడాకారులను అభినందించి ఉన్నత స్థాయిలో చేరుకోవాలని అన్నారు. అలాగే తల్లిదండ్రులుగడ్డం చంద్రశేఖర రావు గడ్డం, రేఖాదేవి ఆనంద వ్యక్తం చేశారు.

## నంద్యాల కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు ఈ నెల 17వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 17వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పీజీఆర్ఎస్ నిర్వహణ

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10.00 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**

**డీఆర్వో విశ్వేశ్వర నాయుడు**

కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 16: పల్లె వెలుగు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (%ూ+=ూ%) ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (%ూ+=ూ%)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారులి. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారులిడయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం దయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10.00 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై కీలక ప్రకటన చేయనున్న ఏపీ ప్రభుత్వం



ఏపీలో గత ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్ల నియామకాలు జరిపిన సంగతి తెలిసిందే. ఎన్నికల ముందు వాలంటీర్లు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేయడంతో, ఇప్పుడు వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వంలోని ఇతర శాఖల్లోకి తీసుకోవాలన్న ప్రతిపాదన ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక... మూడు కేటగిరీల కింద సచివాలయాలకు కేటాయించిన ఉద్యోగులు పోను, ఇంకా 40 వేల మంది ఉద్యోగులు మిగిలినట్టు తెలుస్తోంది. వారిని వివిధ ప్రభుత్వ శాఖల్లోకి తీసుకునేందుకు కసరత్తులు జరుగుతున్నాయి. త్వరలోనే ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనుండగా... ఈ సమావేశాల్లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో, రేపు (ఫిబ్రవరి 17) మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘాలతో సమావేశం కానున్నారు. ఆయా సంఘాల నుంచి వినతులు, సూచనలు స్వీకరించనున్నారు. దీనిపై నివేదిక రూపొందించనున్నారు. ఈ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రకటన ఉంటుంది.

# అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణము లోని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా కార్యాలయంలో ఏక్తా ఆంటీ కరెప్షన్ అనే జాతీయ సంస్థ వారు అవినీతి రహిత సమాజ నిర్మాణం గురించి జరిగిన అవగాహన కార్యక్రమము నంద్యాల జిల్లా అధ్యక్షులు అల్తాఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏక్తా ఆంటీ కరప్షన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మహబూబ్ భాష, కస్మూర్ సయ్యద్ భాష , అల్ మద ధ్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమాళ్ల రహీమ్,పి డి ఎస్ యు విద్యార్థి ఉద్యమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రఫీ,జానో జాగో జాతీయ కార్యదర్శి మహబూబ్ భాష మరియు,వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరు కావడం జరిగింది.నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఏక్తా ఆంటీ కరప్షన్ జాతీయ సంస్థకు జాతీయ అధ్యక్షులుగా ఫర్మాన్ సిద్ధిఖీ ,అల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా ఒంటిమిట్ట అబ్దుల్ రెహ్మాన్ ఉన్నారు.వీరి ఆదేశాల మేరకు ఆంధ్ర రాష్ట్రం లోని ప్రతి జిల్లా లో ఈ సంస్థ నిర్మాణం చేపట్టే విధముగా నంద్యాల జిల్లా కు రావడం జరిగింది అని తెలిపారు.నంద్యాల జిల్లా అధ్యక్షులు అల్థాఫ్ మాట్లాడుతూ ఎక్త ఆంటీ కరప్షన్ ద్వారా సమాజం లో జరుగుతున్న అవినీతి నీ అరికట్టే విధముగా ప్రజలను చైతన్య వంతులను చేస్తూ ,ఎక్కడ సమస్య ఉన్న మా సంస్థ ద ృష్టికి తీసుకు వస్తె భాడితులకు అండగా ఉండి న్యాయం జరిగే విధముగా మా ఏక్తా ఆంటీ కరప్షన్ పోరాడుతుంది అని తెలిపారు.జా నో జాగో జాతీయ కార్యదర్శి మహబూబ్ భాష మాట్లాడుతూ ఏక్తా ఆంటీ కరప్షన్ జాతీయ సంస్థ ద్వారా కార్గిల్ వీరుడు,మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ మ ృతి కి కారకులైన ప్రభుత్వ మున్సిపల్ ఉద్యోగులు మీద చర్యలు చేపట్టే విధముగా,కేసు నమోదు చేసి జైలుకు పంపేవిధముగా జాతీయ నాయకులను చెప్పి ధౌలత్ ఖాన్ కుటుంబానికి న్యాయం చేసే విధముగా క ృషి చేయాలని కోరారు.ఆకు మల్ల రహీమ్ మాట్లాడుతూ నంద్యాల లో అనేక ప్రజా సంఘాలు ఉన్నాయని కానీ అవినీతిని అరికట్టేవిధముగా ప్రజలను చైతన్య వంతులను చేయడానికి వచ్చిన ఏక్తా ఆంటీ కరప్షన్ జాతీయ సంస్థ ప్రతి నిధులను అభినందించారు.నంద్యాల జిల్లా లో కులమతాలకు అతీతంగా సమాజానికి,ప్రజలకు మంచి చేసే ఏ సంస్థ నైనా ఆదరిస్తారని,రాజకీయ పార్టీలకు అతీతంగా కేవలం సమాజ హితం కోరే సంస్థకు మేము పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఏక్తా ఆంటీ కరప్షన్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సంబవరం అబ్దుల్లా, గరీబ్ సేవా సొసైటీ అధ్యక్షులు హాఫీజ్ ఫక ృద్దీన్,చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ,ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక నంద్యాల మండల ప్రధాన కార్యదర్శి చాబోలు శివ నారాయణ,సాంస ృతిక విభాగం జిల్లా కన్వీనర్ శివ రామ్ రెడ్డి, మహిళా విభాగం కన్వీనర్ వాహిద , అల్ మద థ్ సభ్యులు ఇక్బాల్, ఏక్తా ఆంటీ కరప్షన్ సభ్యులు అఫ్సర్ భాష, మహబూబ్ ,సర్దార్ భాషా,తదితరులు పాల్గొన్నారు.

# రెండు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయండి



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు :ఈ నెల 23వ తేదీ విజయవాడలోని ఎంబి భవన్ నందు జరుగు రెండు సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని ఆదివారం దీనికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేయడం జరిగినది. ఈ సందరరేగా ఏపీటీఎఫ్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ మాట్లాడుతూ గత 2013లో కొన్ని అనివార్య కారణాలవల్ల విడిపోయిన రెండు పార్టీలు నేడు విలీనం కావడం రాజకీయంగా శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు నేడు దేశవ్యాప్తంగా పెరుగుతున్న వాసిస్టు నిరంకుశ విధానాల వల్ల మత విద్వేషాల వల్ల వర్గ విభజన జరిగి పీడిత ప్రజల ఆదివాసీల హక్కులను హరించే విధంగా మతోన్మాద వాసిష' బిజెపి విధానాలు ఉన్నాయని ఆయన విమర్శించారు రెండు న్యూ డెమోక్రసీ పార్టీలు విలీనం తక్షణమే మతోన్మాద వాసిస్టూ లకు వ్యతిరేకంగా సమరశీల ప్రతిఘటన పోరాటాలను నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందని ఈ ఐక్యత పీడిత ఆదివాసీల సామాన్య ప్రజానీకంలో విప్లవ సంస్థల పట్ల ఆప్యాయత పునరుత్తేజాన్ని కలిగిస్తాయని ఆయన పేర్కొన్నారు.మార్సిజం లేని నిజం మావో ఆలోచన విధానం ద్వారా దేశంలో నూతన ప్రజాస్వామ్యక విప్లవ సాధనకు రెండు పార్టీల విలీనం మరింత ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదివాసులను అడవుల నుండి గెంటివేసే వేసేందుకు కుట్రలు పన్నుతున్నారని అపార ఖనిజ సంపద అటవీ సంపదన్న అటవీ వనరులు ఉన్న అడవులను బడా కార్పొరేటు శక్తులైన ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు అడవులను అప్పగించడానికి కగారు పేరిట బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ మావోయిస్టులను మట్టు పెట్టడానికి కేంద్ర హోం శాఖ మంత్రి మరియు నరేంద్ర మోడీ ప్రభుత్వాలు దుర్మార్గానికి వడిగట్టారని దీన్ని అన్ని విప్లవ సంస్థలు మేధావులు కళాకారులు జరుగుతున్న మారణ కాండ ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఎనిమిది నెలలు గడుస్తున్న ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. చంద్రబాబు నాయుడు ఆచరణ సాధ్యం కానీ తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక ఖజానా ఖాళీ ఉంది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గోరంగా ఉంది మీకు ఇచ్చిన హామీలను అమలు చేయడం సాధ్యం కావడం లేదని చెప్పడం ప్రజలను మోసగించడమే తప్ప మరొకటి కాదని ఆయన విమర్శించారు. తక్షణమే ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ గోడ పత్రికల విడుదల కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు నంద్యాల జిల్లా కార్యదర్శి ఏ రాంబాబు అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టి యు నంద్యాల డివిజన్ సహాయ కార్యదర్శి డి ఫరూక్రు రైతు సంఘం నాయకులు శంకరయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలన మహా ' ప్రాణ నష్టం



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన యముడీ పాలన వలె కొనసాగుతోందని , కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసు కుంటోందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్ లో నీ మహాకుంభమేళాలో అక్కడి బిజెపి ప్రభుత్వ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ వేల మంది ప్రాణాలు బలి గోన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుణ్య స్నానాలు చేసిన భక్తుల సంఖ్యను ప్రకటించిన ప్రభుత్వం, అక్కడి మ ృతుల సంఖ్యను దాచిపెట్టి శవాలను నిర్మానుష్య ప్రదేశాల్లో పారావేసిందని ఆరోపించారు. తాజాగా ప్రయాగ రాజ నుంచి న్యూఢిల్లీ చేరుకున్న భక్తులు, ప్రజలు ఢిల్లీ రైల్వే స్టేషన్లో జరిగిన తొక్కిస లాటలో అమాయక ప్రజలు పదుల సంఖ్యలో చనిపోయా రన్నారు. ఈ హ ృదయ విదారక అపార ప్రాణా నష్టానికి ఢిల్లీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం ఆదిత్యనాథ్ యోగి పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మహా కుంభమేళా నిర్వహణ, సౌకర్యాల కల్పనలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలైన మత విద్వేష భారతీయ జనతా పార్టీ ఏలుబడిలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. కేవలం విఐపి లకు మాత్రమే గొడుగు పడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామాన్య ప్రజలను ప్రాణాలు బలి ఇస్తున్నారని ఆరోపించారు. హిందూ మతం పేరుతో ప్రజల ఓట్లు కొల్లగొట్టే ఈ మత విద్వేషకుడు అదే హిందువుల ప్రాణాలను బలిగొంటున్నాడని విమర్శించారు. కుంభమేళా పూర్తయ్యేలోగా పుణ్యం మాటేమో గానీ ప్రాణాలు దక్కే పరిస్థితి కరమైందన్నారు. ప్రధాని యమోడి ప్రభుత్వం కుంభమేళా ఏర్పాట్లు , రవాణా సౌకర్యాలు, ప్రజల భద్రత విషయంలో ఘోరంగా విఫలమైందని భజమెత్తారు. ఈ హ ృదయ విదారక సంఘటనలు మత విద్వేషకుల దుర్మార్గపు పాలనను స్పష్టం చేస్తున్నాయని ఆరోపించారు. కేవలం మతవిద్వేషాలు స ృష్టించి, హిందువులను తమ వైపుకు తిప్పుకొని ఓట్లు దండు కోవడం మినహా వారికి రక్షణ కల్పించడాన్ని పూర్తిగా ఈ పాపాల భైరవుడు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. హిందూ మతం పేరుతో మతోన్మాదుడిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ విషు? మోహన్ భగవత్ ,ఉత్తరప్రదేశ్ సీఎం ఆదిత్యనాథ్ ఇతర ఆర్ఎస్ఎస్ నేతలు దేశాన్ని రక్తపుటేరులతో ముంచేత్తుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్లలో తొక్కిసలాట, కుంభమేళాలో తొక్కిసలాటలో వందలు, వేలాదిమంది అభాగ్యులు దుర్మరణం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చేతకాని, అసమర్ధ, దద్దమ్మ ప్రధాని యమోడి ప్రభుత్వం చేతకాని ప్రభుత్వంగా మిగిలిందని ఎద్దేవా చేశారు. ఈ రాక్షస ప్రభుత్వాన్ని అంతమొందించేందుకు ప్రజలందరూ మరో స్వాతంత్రః సమరానికి సన్నద్ధం కావాల నీ పిలుపునిచ్చారు.

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల సిఎస్ఇ విద్యార్థులు ప్రతిభ



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు :అర్జిఎమ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమం అయిన సంకల్ప్‌లో మా ప్రతిభావంతులైన విద్యార్థులు మా సంస్థకు అవార్డులు తెచ్చారని పంచుకోవడానికి మేము గర్విస్తున్నామని డాక్టర్ సుబ్రమణ్యం అన్నారు.మిస్టర్ కార్తీక్, ఐఐఐ సిఎస్ఇ విద్యార్థి, టెక్నికల్ ఈవెంట్‌లో మూడవ బహుమతిని సాధించాడు, తన సాంకేతిక నైపుణ్యం మరియు ఆవిష్కరణను ప్రదర్శించాడు. మిస్టర్ హేమ చరణ్, ఐఐ సిఎస్ఇ విద్యార్థి, తన అసాధారణ సంగీత ప్రతిభతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తూ, గాన పోటీలో మొదటి బహుమతిని పొందారు. వారి విజయాలను మా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం, మరియు సిఎస్ఇ యొక్క డాక్టర్ ఫరూక్, వారి అత్యుత్తమ ప్రదర్శనలకు వారిని అభినందించారు మరియు విద్యార్థులందరినీ ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారు.

# ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు ఎంసిఎంసి ఆమోదం తప్పనిసరి..

ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,16:పల్లె వెలుగు ఎన్నికల నేపద్యంలో ఎలక్ట్రానికి మీడియాలో రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ మోనటరింగ్ కమిటీ(ఎంసిఎంసి) నుంచి ముందస్తు ఆమెదం పొందవలసివుంటుంది. పట్టభధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపద్యంలో ప్రసారం చేసే ప్రకటనలకు జిల్లాఎంసిఎంసి కమిటీ ఆమోదం తెలపాల్సివుంటుంది. పెయిడ్ న్యూస్ రాజకీయ ప్రకటనలను పరిశీలించేందుకు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ వారు ఎంసిఎంసి కమిటీని నియమించడం జరిగింది. ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయదలచిన తేదీకి కనీసం మూడు రోజుల ముందు సంబంధిత అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత రెండు రోజుల్లో దానిపై కమిటీ నిర?యం తీసుకుంటుంది. ఎలక్ట్రానిక్ మీడియా రాజకీయ ప్రకటనలపై ఈసి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి. ఎంసిఎంసి మోనాటరింగ్ సెల్ ను ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరిగింది.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి..

ఏలూరు చీప్ బ్యూరో,ఫిబ్రవరి,16 పల్లె వెలుగు : ఎన్నికల ప్రచారానికి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం ఘర్షణలు, గొడవలు నిరోధించడమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముఖ్యఉద్దేశ్యం. ఎన్నికల ప్రచారంలో పరస్పర ద్వేషాన్ని కలిగించేలా, కులాలు, జాతులు, మతాలు, భాషల మద్య ఉద్రేకాన్ని కలిగించే కార్యకలాపాలు నిర్వహించరాదు. ఓట్లను అభ్యర్థించేటప్పుడు కుల, మతపరమైన బావాలు వ్యక్తం చేయరాదు. ఎన్నికల ప్రచారం కోసం మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ఆరాధన ప్రదేశాలను వేదికగా ఉపయోగించకూడదు. ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరించడం, పోలింగ్ స్టేషన్ కు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, పోలింగ్ పూర్తికావడానికి 48 గంటల కాలంలో పబ్లిక్ మీటింగ్ లు నిర్వహించడం, పోలింగ్ స్టేషన్ కు ఓటర్లను తీసుకురావడం వంటి ఎన్నికల చట్టపరిధిలో అవినీతికరమైన శిక్షింపదగిన చర్యగా భావించబడుతుంది. ఎన్నికల ప్రచారం కోసం జెండాలు, బ్యానర్లు కట్టడం, పోస్టర్లు అంటించడం, గోడలపై రాతులు వ్రాయడం వంటివి సదరు హక్కుదారుల అనుమతి లేకుండా చేయరాదు. పోటిలో ఉన్న అభ్యర్థులు తమ సభల నిర్వహణపై ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సభల్లో లౌడ్ స్పీకర్ల వినియోగానికి ముందుగా సంబంధిత అధికారి నుండి అనుమతి పొందాలి.

## మేడ్చల్ లో దారుణం...

# నడిరోడ్డుపై యువకుడి హత్య

**అందరూ చూస్తుండగా యువకుడిని కత్తులతో పొడిచి చంపిన వైనం**

**సొంత తమ్ముడే హత్యకు పాల్పడినట్టు గుర్తింపు**

**కన్నీరుమున్నీరుగా రోదిస్తున్న కుటుంబ సభ్యులు**




హైదరాబాద్ శివారు మేడ్చల్ లో ఇవాళ పట్టపగలే దారుణం జరిగింది. దుండగులు నడిరోడ్డుపై ఓ యువకుడిని హత్య చేశారు. అందరూ చూస్తుండగానే కత్తులతో పొడిచి అంతమొందించారు. హత్య అనంతరం ఇద్దరు దుండగులు అక్కడ్నించి పరారయ్యారు. హత్యకు గురైన యువకుడిని ఉమేశ్ (25) గా గుర్తించారు. కుటుంబ వివాదాలే ఈ హత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. మద్యానికి బానిసైన సొంత తమ్ముడే హత్య చేసినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో గుర్తించారు. కామారెడ్డి జిల్లాకు చెందిన ఉమేశ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. కాగా, ఘటన స్థలిలో మ ృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ హత్య వీడియోలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి.







# నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాలలో కార్డన్ సెర్చ్

**-అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**-రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో విస్తృతంగా దాడులు**

**-సరైన ధృవపత్రాలు లేని సుమారు 43 వాహనాలు 27 క్యాటర్ బాటిల్లు సీజ్**

నంద్యాల క్రైమ్. ఫిబ్రవరి 16 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసులు ప్రత్యేక ద ృష్టి ఉంచి జిల్లాలోని అన్నీ సబ్ డివిజన్ లలో బేతంచర్ల, కొలిమిగుండ్ల,శిరివెళ్ల,కోవెలకుంట్ల,బండిఆత్మకూరు,ముచ్చుమర్రి మొదలగు పోలీసు స్టేషన్ పరిదిలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సంధరరేగా నంద్యాల జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు అదికారులు ఆధ్వర్యంలో పైన తెల్పిన ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో వారివారి పోలీసు స్టేషన్ క్యూఆర్ట్ టీం సిబ్బంది స్థానిక పోలీసులు బ ృందాలుగా ఏర్పడి ఆదివారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందరరేగా అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లాలో సరైన ద ృవపత్రాలు లేని సుమారు 43 వాహనాలు 27 క్యాటర్ బాటిల్లను స్వాదినం చేసుకోవడం జరిగింది.ఈ సందరరేగా పోలీస్ అధికారులు కార్డెన్ సెర్చ్ చేసిన గ్రామాలలో గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత నేరాలపై అవగాహన కల్పిస్తూ, ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.ఈ విధంగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ చేయడం వలన పట్టణాలలో గ్రామాలలో ఎలాంటి నేరాలు జరగకుండా ఉంటాయని నేరాలు చేసిన వారిని పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరని ప్రజలు తెలియజేస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.



# గతాన్ని మరచిపోయి కొత్త జీవితానికి ముందడుగు వేయాలి.






## -సమాజంలో మంచి పౌరులుగా మీ పిల్ల భవిశ్యతుకు మార్గదర్శకులుగా నిలవాలి

**నంద్యాల క్రైమ్. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందరరేగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ గతంలో నేరాలకు పాల్పడిన వారు ప్రస్తుత సమాజంలో కొత్త జీవితాన్ని గడుపుతూ హుందాగా జీవించాల్సిన అవసరం ఉందన్నారు.నేర చరిత్రగల రౌడీషీటర్లలో మార్పుకోసం పోలీసు శాఖ కౌన్సిలింగ్ నిర్వహిస్తుందని కావున మీరు మీ పిల్లల భవిష్యత్‌ను ద ృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని రౌడీ షీటర్ అనే పదం మీ బిడ్డల భవిష్యత్‌ను నాశనం చేస్తుందని గుర్తు చేశారు.ప్రజలను భయపెట్టడం, భూకబ్జాలు, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్పు కోసం ప్రయత్నించే వారికి సమాజ సేవ చేసే అవకాశం కూడా కల్పిస్తామని, పోలీసులు రౌడీషీటర్ల నుంచి కోరుకునేది మార్పు మాత్రమేనన్నారు.తమ చుట్టు జరిగే నేరాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని మీ వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.పిల్లలు తమ తల్లిదండ్రులు చేసే పనిని గమనిస్తూ ఉంటాలని మీరు చేసే చట్ట వ్యతిరేక పనులు మీ పిల్లలు అనుసరిస్తే నేరస్థులుగా తయారవుతారని తెలియజేశారు.నేర ప్రవ ృత్తిని మార్చుకోవడానికి అవకాశం ఇస్తున్నామని, మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.మీపై ప్రత్యేక బ ృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.గతాన్ని మరచిపోయి మంచి మనసుతో ముందడుగు వేయాలని అందులో వారి కుటుంబ పాత్ర చాలా ముఖ్యమని పేర్కొన్నారు.జైలులో గడిపే వారికంటే నేరాలకు పాల్పడకుండా సమాజంలో మంచి పౌరులుగా ఉండే వారికి కుటుంబంతో సంతోషంగా గడిపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.





# శివకేశవులఅభేద్యంలిచెబుతున్నలివీరగల్లలు....!

## పుష్పగిరి వీర గల్లులో ఈ విశేషం గుర్తింపు...



**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** కడప జిల్లా చెన్నూరు మండలం అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పుష్పగిరి క్షేత్రంలో శివకేశవల్లిద్దరూ అభేధ్యమని చెబుతున్న రెండు వీరగల్లుల విగ్రహాలున్నాయని రచయిత ,చరిత్ర, పరిశోధకులు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం మీడియాకు తెలిపారు.ఈ సందరరేగా బొమ్మి శెట్టి మాట్లాడుతూ ఒక వీరగల్లు విగ్రహం పెన్నా (పినాకిని)నది ఎడమవైపు కొండపైన ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణం ప్రక్కగా ఉంది. మరొక విగ్రహం (నెంబర్ 20)పెన్నా నదికి కుడివైపు ఉన్న పుష్పగిరి గ్రామంలోని శ్రీ వైద్యనాథ స్వామి ఆలయం లోనిది. రెండు విగ్రహాల లోని వీరుడు గుర్రంపై ఉన్నారు. ఒక విగ్రహంలోని వీరుడు ఎడమవైపు గుర్రాన్ని పట్టుకొని కుడి చేతిలో అదుతేమైన ప్రత్యేకమైన ఆయుధాన్ని పట్టుకొని ఉన్నారు. 20వ నెంబర్ విగ్రహంలో వీరుడు ఖడ్గాన్ని ధరించి ఉన్నారు. రెండు విగ్రహాలలో వీరులు కొప్పులు ధరించి ఉన్నారు. ఈ రెండు విగ్రహాలలో మధ్యన చతురస్రాకార గదిలో మరణించిన వీరుని తీసుకువెళు ్తన్న అప్సరసలు అదుతేంగా కాన వస్తున్నారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవ చెన్నకేశవ స్వామి ఆలయ సముదాయ ప్రాంగణం లోని వీరగల్లు పూర్తిగా శైవుల శైలిలో ఉంది. కానీ శ్రీ వైద్యనాథ స్వామి ఆలయంలోని 20వ నెంబర్ వీరగల్లు లో అర్థచంద్రా క ృతిలో ఉన్న భాగంలో వీరుడు తలపై కిరీటాన్ని ధరించి వైష?వ శైలిలో కనబడుతున్నాడు. ఈ విగ్రహంలో చతురస్రాకార గది పార్శ్వ భాగాలలో దీప కలశాలు చెక్కబడి ఉండడం విశేషం. ఇదే విగ్రహం పై భాగంలో అర్థచంద్రా క ృతి భాగంలో రెండు వైపులా పూర?కుంభాలుంటు అబ్బురపరుస్తోంది.. ఈ రెండు విగ్రహాలలో పై వైపు శివలింగం ఉంది. లింగానికి ప్రక్కగా ఒక విగ్రహంలో కొప్పు ధరించి వీరుడు శివైక్యం పొందారు. 20వ విగ్రహంలో వీరుడు కిరీటాన్ని ధరించి వైష?వ సాంప్రదాయంలో ఉండి వైకుంఠ ప్రాప్తి పొందారు. రెండు విగ్రహాల లోని వీరుని చెవులలో చెవి దిద్దులు చాలా పెద్దవిగా ఉన్నాయి.. పుష్పగిరిలోని ఈ రెండు వీరగల్లుల విగ్రహలు చాలా దగ్గరి పోలికలను చూపుతున్నాయి. శివకేశవలు ఇద్దరూ ఒకటేనని ఆనాటి శిల్పులు తమ శిల్పకళా నైపుణ్యంతో చెప్పకనే చెప్పారని చరిత్రకారుడు వివరించారు..

# సంపన్నుల బడ్జెట్ కాదు సామాన్యుల బడ్జెట్ కావాలని వామపక్షాల డిమాండ్



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు** :కేంద్ర ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నుల కోసం ఉందని సామాన్యుల సంక్షేమం మరిచి సామాన్యులపై భారాలు వేయడమే పనిగా పెట్టుకుని పేదల నడ్డి విరుస్తున్న బడ్జెట్ను కొన్ని ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పంపించడం జరుగుతుందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శంకర్ సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ కే మహమ్మద్ గౌస్ సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రామరాజు, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, లతోపాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా. నరసింహులు అధ్యక్షత వహించగా అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుల శంకర్ లు మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధ రంగాలకు కేటాయింపులు పెంచాలని,జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకానికి 50% కేటాయింపులు పెంచాలని,మున్సిపల్ పట్టణంలో ఉపాదిహామి పథకం ప్రారంభించాలని,దళిత, గిరిజన సంక్షేమానికి, మహిళా సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని,జి.డి.పిలో ఆరోగ్యానికి 3%, విద్యారంగానికి 6% కేటాయింపులు పెంచాలని,ప్రజాపంపిణీ కేటాయింపులు పెంచి, ఆహారభద్రత చట్టాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ ఆస్తులను ప్రవేటు రంగానికి బదలాయించటాన్ని ఆపాలని,భీమ రంగంలో 100% ఎఫ్డిఐలను ఉపసంహరించాలని,రాష్ట్రాలకు నిధుల బదిలీని పెంచాలని, కేంద్ర ప్రయోజిత పతకాలకు కూడా నిధులను పెంచాలని,కేంద్రం రాష్ట్రాలతో పంచుకునే విభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను, సర్ చార్జీలను రద్దుచేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీన నంద్యాల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర జరిగే నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుందని ఈ నిరసన కార్యక్రమంలో పట్టణంలోని మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# శ్రీకృష్ణదేవరాయలు పరిపాలన పలువురికి ఆదర్శం

## టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీ రెడ్డి



**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16, పల్లె వెలుగు** శ్రీక ృష?దేవరాయ పరిపాలన పలువురికి ఆదర్శమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలంకాన్ పల్లి లక్ష్మిరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని (క ృష? థియేటర్) శ్రీక ృష?దేవరాయల కాంస్య విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడు తూ శ్రీక ృష?దేవరాయలు 534 వ జయంతిని పురస్కరించు కొని ఆయనకు ఘన నివాళర్పించడం జరిగిందన్నారు. ఆయన పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూ మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. దక్షిణ భారతదేశ చరిత్రలో మధ్యయుగ రాజుల్లో శ్రీక ృష?దేవరాయలు మహా కీర్తి శాలి అని పేర్కొన్నారు. అలాంటి రాజనీతిజ్ఞుడు, సాహితీ సమరాంగణ సార్వభౌముడు తెలుగు భాష కోసం పాటుపడటం మనకెంతో గర్వకారణమన్నారు. అంతే కాకుండా తన పరిపాలనలో వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చెరువులు, కుంటలను తవ్వించడం, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసి దేశవ్యాప్తంగా ప్రపంచ చరిత్రలో ఖ్యాతి గడించాడని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలకొండ మాజీ చైర్మన్ ఓబులరెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విద్యా నికేతన్ పాఠశాలలోస్పోర్ట్స్ మీట్.





**బేతంచెర్ల ఫిబ్రవరి 16 పల్లె వెలుగు )** బేతంచెర్ల మండలం లోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలోగల ( శ్రీ మద్దులేటీ స్వామి దేవ స్థానం కు పోవు రోడ్ ) ప్రక ృతి విద్యా నికేతన్ నందు స్పోర్ట్స్ మీట్ ముగింపు సమావేశం ఆదివారం నాడు జరిగింది.ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా అనంతపురం నకు చెందిన ప్రముఖ కార్డియాలాజిస్ట్ డాక్టర్ బి. రామ మోహన్ రెడ్డి, విశిష్ట అతిథిగా ఆంధ్ర ప్రగతి బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మానసిక ఉల్లాసం కోసం ఆటలు అవసరమన్నారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రక ృతి పాఠశాల వ్యవస్థాపకులు ప్రొఫెసర్ జి. పక్కి రెడ్డి,పాఠశాల సలహా దారులు కె. ఇందిరా దేవి,ప్రముఖ న్యాయ వాది ఎ. రామ సుబ్బా రెడ్డి,రిటైర్డ్ ఇంజనీర్ శ్రీనివాసులు,స్కూల్ కరస్పాండెంట్ నర్ల రవి కుమార్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రక ృతి విద్యానికేతన్ విద్యానికేతన్ విద్యార్థుల తల్లి దండ్రులు పి. ఆదిలక్ష్మి, మణి, లక్ష్మి,రామ మోహన్, జగన్ మోహన్, రామేశ్వర రెడ్డి, రాంబాబు, మనోహర్,అంబాపురం, రంగాపురం రహిమాన్ పురం, కొమ్మూరు కొట్టాల తదితర గ్రామాల విద్యార్థినీ,విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# మార్చి 9 నుండి 13వ తేదీ వరకు తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

**తిరుమల చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 09 నుండి 13వ తేదీ వరకు జరుగనున్నాయి. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 09న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు మార్చి 10న రుక్మిణీ సమేతంగా శ్రీక ృష?స్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు. మూడవరోజు మార్చి 11న శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్పస్వామివారు నాలుగో రోజు మార్చి 12న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 13వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. **ఆర్జిత సేవలు రద్దు :** తెప్పోత్సవాల కారణంగా మార్చి 09, 10వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 11, 12, 13వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# క్యాన్సర్ వ్యాధిగ్రస్త బాలుడికి ఆర్థిక సహాయం

**కొత్తపల్లి: పల్లె వెలుగు** అరుదైన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ బాలుడికి అతని తండ్రి. స్నేహితులు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెలితే మండలంలోని పాతమాడుగుల గ్రామానికి చెందిన తెలుగు అశోక్, గంగమ్మలకు ఇద్దరు కుమారులు. అందులో చిన్నకుమారుడైన బెస్త రిషికేష్ 5 ఏళ్ల వయస్సు ఆతనికి గత రెండునెలల నుంచి అరుదైన కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. అశోక్ కుటుంబం వ్యవసాయ కుటుంబ కావడంతో సొంత పొలంలేక కూలీ నాలీ చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. చిన్న కొడుకుకు క్యాన్సర్ వ్యాధి బయటపడడంతో వివిధ రకాల హాస్పిటల్స్ లో దాదాపు లక్షన్నర రూపాయాలు ఖర్చుపెట్టి వైద్యం చేపించారు. ఎక్కువ ఖర్చుతో కూడుకున్న వైద్యం కావడంతో ఆర్థిక పరమైన సమస్యలతో బాధపడుతున్నారు. అయితే 10 వతరగతి మిత్రుడి కొడుకుకు ఆరోగ్యం బాగలేదని తెలుసుకున్న తోటి మిత్రులు భీస్మాచారి, నంద్యాల నరహరి సత్యం, డాక్టర్ రాము, సంపత్ కుమార్లు తమ చిన్ననాటి మిత్రుడు తన కుమారుడికి వైద్యం చేయిస్తున్న కర్నూలు విస్వభారతి కాన్సర్ హాస్పిటల్ కి చికిత్స పొందుతున్న రిషికేష్ను పరామర్శించారు. మిత్రుడు కుటుంబాన్ని ఓదార్చి, వారికీ మేమంతా ఉన్నామని భరోసాను ఇస్తూ మిత్ర బ ృందం తరుపున ఆదివారం నలభై రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.



# టిడిపి సైనికులకు ప్రోత్సాహక బహుమతులు

**అయినవిల్లి, చీప్ బ్యూరో పిబ్రవరి 16: పల్లె వెలుగు** అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం నియోజకవర్గం, అయినవిల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మన టిడిపి లో పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ చేసిన కార్యకర్తలకు రాష్ట్ర పార్టీ ద్వారా వచ్చిన ప్రోత్సాహక బహుమతులను మండల పార్టీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను పార్టీ ఎప్పుడు గుర్తింపు ఇస్తుంది అని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత కష్టపడి పార్టీ కార్యక్రమాలు ప్రజలకు చేరువచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యశ్వరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యపురాజు సత్తిబాబురాజు,రాష్ట్ర విబిన్న ప్రతిభవంతుల కార్యదర్శి కళ్లేపల్లి సుబ్బరాజు, మండల ప్రధాన కార్యదర్శి కుడుపూడి దుర్గారావు ఏబుజ్జి, మట్టపర్తి రాజేశ్వరావు, గుమ్మడి వెంకటేశ్వరావు,వస్కా శ్యాం సుందర్, గెల్లా అశోక్, మన టిడిపి సోల్జయర్స్ తోటకూర నాగ జోగి వర్మ, అప్పారి మహేష్, కొల్లాటి శ్రీనివాస్,అనిశెట్టి గణేష్,జంగా ప్రసాద్, వెలిగట్ల సాయిబాబు, నాయకులు జిత్తుక పండు,నేదునూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# మౌలిక వసతుల కల్పనే లక్ష్యం





## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్, రూ.2.42 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**కర్నూలు పల్లె వెలుగు** .. నగరంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అన్నారు. ఆదివారం 5 వార్డుల్లో రూ.2.42 కోట్లతో వివిధ అభివ ృద్ధి పనులకు మంత్రి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబుతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ముందుగా 50వ వార్డు కొత్తపేటలోని ముస్లిం స్మశాన వాటికలో రూ.20 లక్షలతో వసతుల కల్పనకు, 2వ వార్డు హాజీర కాలేజీ నుండి వాసవి కాలేజీ వరకు రూ.35 లక్షలతో మురుగు కాలువ, 12వ వార్డులో డబరా కాలనీ, కెవిఆర్ గార్డేన్స్ ప్రాంతాల్లో రూ.62.4 లక్షలతో మురుగు కాలువలు, 24వ వార్డు లక్ష్మి నగర్ నందు రూ.75 లక్షలతో మురుగు కాలువ, 23వ వార్డు శ్రీరామ్ నగర్‌లోని పలు కాలనీల్లో రూ.50 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి మంత్రి, కమిషనర్ శంకుస్థాపన చేశారు.ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 8 నెలల నుండి నగరంలో కార్పొరేటర్లు, ప్రజలు తెలిపిన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శంకుస్థాపన చేసిన పనులన్నీ మూడు నెలల్లోపు పూర్తి చేస్తామని, మున్సిపల్ శాఖనే కాకుండా ఇతర శాఖల సమస్యలను సైతం సాధ్యమైనంత త్వరగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు 6.5 లక్షల పెట్టుబడులు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో సాధించడం జరిగిందని, అందులో కర్నూలు జిల్లాకు సైతం అధిక సంఖ్యలో పెట్టుబడులు రావడం జిల్లా ప్రజలు హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ వాటిని దాటుకుంటూ, ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి ద ృష్టి సారించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారులపై 85% వరకు గుంతలను ఏకకాలంలో ఎన్డీఏ ప్రభుత్వం పూడ్చడం జరిగిందని, త్వరలో 2వ విడత పనులు ప్రారంభమవుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో రహదారులను ఏమాత్రం పట్టించుకోలేదని, సోషల్ మీడియాలో రకరకాలుగా వ్యంగ్య వీడియోలు వచ్చేవన్నారు. ప్రజలకు సంబంధించి సకల సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయమని, ప్రజలు గతానికి, ప్రస్తుతానికి వ్యత్యాసాలను గమనించి, అభివ ృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో చాలా చోట్ల మురుగు కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, పూడికతీత పనులు సైతం చేపట్టేందుకు పారిశుద్ధ్య సిబ్బందికి ఇబ్బందిగా ఉండటంతో, మంత్రి ఆదేశాల మేరకు మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి వార్డులో కాలనీల వారీగా ప్రాధాన్యత క్రమంలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని, 40 రోజుల నుండి 3 నెలలలోపు జాప్యం జరగకుండా పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. అనంతరం మంత్రి, అధికారులతో కలిసి పలు కాలనీల్లో పర్యటించి, స్థానికులు తెలిపిన సమస్యలను విన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు అన్నెపోగు క్రాంతి కుమార్, జక్కుల రమణమ్మ, ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు, డిఈఈలు క్రిష?లత, గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ ఏఈలు స్వాతి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు

**బనగానపల్లె ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** యూరియా ఎరువు కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబి లో వేసినటువంటి వరి పైరుకు యూరియా కొరత రావడంతో పైరును పెంచుకునేందుకు రైతుల అవస్థలు పడుతున్నారు. కోవెలకుంట్ల మండల పరిధిలో కుందూనది నీటి వసతి కింద గుల్లదుర్తి, పొట్టిపాడు, భీమునిపాడు, కంపమల్ల రైతులు రబి కింద వరి పైరు సుమారు 2000 ఎకరాల్లో సాగు చేశారు. యూరియా ఎరువు లభ్యం కాకపోవడంతో రైతులు ఎరువుల దుకాణం వద్ద పడికాపులు కాస్తున్నారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి నిరంజన్ మరో రెండు రోజుల్లో యూరియా వస్తుందని దీనికి సంబంధించిన ప్రపోజల్స్ పంపించామని తెలిపారు.

## బేతంచెర్ల పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్.

### సీఐ. వెంకటేశ్వర రావు ఎస్ఐ. రమేష్ బాబు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** బేతంచెర్ల పోలీస్ స్టేషన్ నందు బేతంచెర్ల మండల పరిధిలో రౌడీ షీటర్లుగా%ఎ%పేర్లు నమోదైన వారికి ఆదివారం నాడు బేతంచెర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర రావు కౌన్సిలింగ్ ఇవ్వడమైనది.రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడరాదని, నేరాలను ప్రోత్సహించ రాదని, అసాంఘిక చర్యలకు పాల్పడ రాదని హెచ్చరించారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని తెలిపారు. మీరూ కూడా మార్పు తెచ్చుకొని సత్ప్రవర్తనతో, సమాజంలో, భార్య పిల్లలతో సుఖ జీవనం పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు సోమవారం ఫిబ్రవరి 17వ తేదీ పిజిఆర్ఎస్ రద్దు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 17వ తేదీ సోమవారం జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను (పిజిఆర్ఎస్) జిల్లా అంతట తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు ద ృష్టిలో ఉంచుకొని సహకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# ఆర్పి లకు ఉద్యోగ భద్రత కల్పించాలి.






## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. విజయలక్ష్మి

**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16, పల్లె వెలుగు** మెప్మా ఆర్పి లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎస్టియు కార్యాలయంలో యూనియన్ అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన జరిగిన మెప్మా ఆర్పీల సమావేశంలో గుంటి వేణుగోపాల్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .విజయలక్ష్మి ముఖ్య అతిథులు గా హాజరై మాట్లాడుతూ 2019లో ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ ను తక్షణం రద్దు చేయాలని అన్నారు. మెప్మా ఆర్పి లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కూటమి నేతలు ఇచ్చిన హామీకి ప్రభుత్వం కట్టుబడి హామీలను నెరవేర్చాలని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, సి ఓ ల నుండి వస్తున్న ఒత్తిడిలను బెదిరింపులను ఆపాలని అన్నారు. అలాగే ఆర్పీలను ప్రభుత్వ కార్యకలాపాల్లో మాత్రమే పాల్గొనే విధంగా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణం ఇవ్వాలని, వేతనాలు పెంచాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, వేతనాలు ఆర్పీల అకౌంట్లో జమ చేయాలని అన్నారు. సి.ఓ. నియామకాల్లో అర్హత కలిగిన ఆర్పీలకు సీ.వో పదవున్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు పిచ్చినేని సుబ్బరాయుడు, యూనియన్ ఉపాధ్యక్షులు చంద్రకళ, క్రాంతి, కళావతి, వెంకటసుబ్బమ్మ, విజయలక్ష్మి,డి.చంద్రకళ, ఎం పద్మావతి, విజయ్ కుమారి, అరుణ, రమాదేవి, రెడ్డమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల నుంచి అందని రేషన్ బియ్యం...



**వెలుగోడు ఫిబ్రవరి16 పల్లె వెలుగు** వెలుగోడు పట్టణంలోని రాజా వీధి భాషా నగర్ లో రేషన్ బియ్యం పంపిణీ చేయడం లేదని స్థానికులు వాపోయారు రెండు నెలల నుంచి రేషన్ బియ్యం పంపిణీ జరగడంలేదని ఆరోపించారు అధికారుల పర్యవేక్షణ లోపంతో పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని కూడా ఎం డి యు వాహనదారులు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు అధికారులు స్పందించి రేషన్ బియ్యం అందేలాగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## జన వనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 16, పల్లె వెలుగు** భూగర్ే జలాలు పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించిందన్నారు. వర్షపునీటిని ఒడిసి పట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే అంగన్వాడి కేంద్రాల వద్ద అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించడానికి ఒక్కొటికి రూ.16 వేలు చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో 489 అంగన్వాడీ కేంద్రాల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలకు మంజూరు కాగా, ఒక్క తాడేపల్లిగూడెం ప్రాంతంలో మాత్రమే 35 ఇంకుడు గుంతలు నిర్మాణాలకు అనువుగా వుందని, జిల్లాలోని మిగిలిన ప్రాంతాలలో నిర్మాణాలకు అనువుగా లేదని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు సూచించినట్లు తెలిపారు. 35 ఇంకుడు గుంతల నిర్మాణాలకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు పనులను అప్పగించడం జరిగిందనన్నారు. మిగతా ప్రాంతాలు ఇంకుడు గుంతలు ఏర్పాటుకు అనుకూలంగా లేనందున, వాటికి కేటాయించిన నిధులను ప్రభుత్వ అనుమతితో అంగన్వాడిలకు సంబంధించిన ఇతర పనులను చేపట్టుటకు ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. . వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిబంధనలు అనుసరించి పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు.



## ఉత్తమ డ్రైవర్ విజయుడు కు ఘన సన్మానం

**నందికొట్కూరు ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** నందికొట్కూరు డిపోకు చెందిన ఎం విజయుడు ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్ గా ఎంపిక కావడం జరిగిందని , అభినందనీయమని డిపో మేనేజర్ గంగాధర్ అన్నారు. 32 సంవత్సరాల కాలంలో జీరో యాక్సిడెంట్ రికార్డ్ సర్వీస్ తో సేవల అందించినందుకు గాను నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ ఉత్తమ డ్రైవర్ల అభినందన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా, ఎస్పీ చంద్రబాబు నాయుడు, ఆర్డిఓ ఐశ్వర్య రెడ్డి, ఎంఈఓ శ్రీకాంత్, ఇంచార్జ్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్తమ డ్రైవర్ల ఎంపిక లో నందికొట్కూరు డిపోకు చెందిన ఎం విజయుడు ఎంపిక కావడంతో జిల్లా ప్రజా రవాణా అధికారిని ప్రజాసుల్తానా, ఎస్పీ చంద్రబాబు నాయుడు డిపో మేనేజర్ గంగాధర్ లు ఎం విజయుడు ను ఉత్తమ డ్రైవర్ విభాగంలో మొదటి స్థానం తో కూడిన ఆదర్శ ఉద్యోగుల అభినందన పత్రము, మరియు 1000 రూపాయల పారితోషకం అందజేస్తూ పూలమాల శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తమ డిపోకు చెందిన ఎం విజయుడు ఉత్తమ డ్రైవర్ గా ఎంపిక కావడం అభినందనీయమని, పలు ఊరికి ఆదర్శనీయమని గర్వంగా ఉందని డిపో మేనేజర్ గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజా రావణ సంస్థల్లో ఉద్యోగ పని చేస్తూ ప్రజలను సురక్షితంగా 32 సంవత్సరాల కాలంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు గమ్మేస్తాను లకు చేరవేయడం ఎంతో సంతోషంగా ఉందని ఉత్తమ డ్రైవర్ గా ఎంపిక కావడం సంతోషంగా ఉందని ఏం విజయుడు సంతోషం వ్యక్త చేశారు. ఉత్తమ డ్రైవర్ గా ఎంపిక కావడం పట్ల పలువురు ఆర్టీసీ ఉద్యోగులు ఆయన కు అభినందనలు తెలిపారు.



## విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.

**కర్నూలు , పల్లె వెలుగు** విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ రోజు కర్నూల్ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాలు తనిఖీ చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు . కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.





పల్లె వెలుగు
సోమవారం 17-02-2025

# ఆలపాటి రాజాని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..





## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**గుంటూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** ఉమ్మడి కృష్ణ? - గుంటూరు జిల్లాల కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలనిప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. వినుకొండ పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఆత్మీయ సమావేశానికి చీఫ్ విప్ జీవి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి ఆచూకీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అని, కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అందుకు నిదర్శనం అన్నారు. కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చీఫ్ విప్ కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.








## ఉమ్మడి గుంటూరు-కృష్ణా ఉభయ గోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు టెలీకానా రేన్స్

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు సీఎం దిశానిర్దేశం టెలీకానారేన్స్‌లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు...

**అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** ఈనెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించేలా నాయకులంతా సమిష్టిగా పనిచేయాలి. ప్రతి ఎన్నికా మనకు పరీక్షవంటిదే. ప్రతి ప్రతి ఎన్నికలోనూ కూటమి విజయం సాధించాలి. మూడు పార్టీల అభ్యర్థులు కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలి. ఓటర్లను చైతన్యపరచాలి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పు ఇచ్చారు. దీనికి కారణం ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకం. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నాం. వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించాం. పాలనలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పించాం. దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నాం..దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయి పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించాం. ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నాం. ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టింది. చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఎన్నికలకు ఇక 10 రోజులు మాత్రమే సమయం ఉంది. మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలి. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే మెరుగ్గా ఉండాలి.



# ఘనంగా సంకటహర చవితి వ్రతం







**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 16 . పల్లె వెలుగు** నంద్యాల భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యములో సంజీవనగర్ శ్రీ కోదండరామాలయం నందు వెలసియున్న "శ్రీ వరసిద్ది వినాయక స్వామి" సన్నిధానమున స్వామి ప్రీతిగా "శ్రీ గణపతి పూజ, వినాయక ప్రతిమ క్షీరాభిషేకము పుణ్యాహవచనం, ఎళీళీత్వివ్కరణం, కలశస్థాపన, మంటపారాధన, అగ్ని ప్రతిష్ట, శ్రీ గణపతి, విద్యా గణపతి, సంపత్ గణపతి, లక్ష్మీ సరస్వతి హెూమం, పూరా?హుతి మరియు లక్ష (గరిక) దూర్వార్చనలు ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద స్వామి ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

# చారిటీ మహిళా ఫుడ్ ఫెస్టివల్ విజయవంతం"..

**కర్నూలు పల్లె వెలుగు** ....మానవత స్వఛరేద సేవా సంస్థ మహిళా విభాగం ఆధ్వర్యంలో కర్నూలు నగరం లోని "కుడా కార్యాలయ" ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటుచేసిన "చారిటీ మహిళా ఫుడ్ ఫెస్టివల్" విజయవంతంగా ముగిసింది. ఈ ఫుడ్ ఫెస్టివల్ ని ఏపీఎస్పీ బెటాలియన్ డిఎస్పి మెహబూబ్ బాషా, డి . ఎఫ్.ఓ పల్లె శివశంకర్ రెడ్డి, కుడా ఇ.ఇ. సురేష్ లు ప్రారంభించడం జరిగింది. మానవత సంస్థ అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్, మహిళా ఎంటర్ ప్రెన్యుయర్స్ ని ప్రోత్సహించడంలో భాగంగా ఏర్పాటుచేస్తున్న కార్యక్రమాలకు ఈ ఫుడ్ ఫెస్ట్ ద్వారా వచ్చిన మొత్తాలను నిర్వహణ కొరకు ఉపయోగిస్తున్నామని మహిళలందరూ స్వఛరేదంగా తమ ఇంటిలో వివిధ రకాల వంటకాలను తయారు చేసుకొని వచ్చి ఈ చారిటీ ఫుడ్ ఫెస్టివల్ లో విక్రయించడం జరిగిందని, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మహిళా విభాగం కన్వీనర్ యానిప్రతాప్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ లో రాగి ముద్ద,మట్టన్ బిర్యానీ,మిల్లెట్ సాంబార్ రైస్, పేనీలు, ఫిష్ ఫ్రై,మటన్ కట్లేట్, అవిసె,నువ్వులు లడ్డూలు,స్ప్రౌట్స్,చాట్ ఐటమ్స్,మిల్క్ నన్నారి తదితర ఐటమ్స్ లనుఅమ్మకాలు నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించగా 2.30 కే ఆహార పదార్థాలు పూర్తిగా సేల్ కావడం జరిగిందని ఇది ప్రజల్లో ఒక చారిటీ కి ఇంత పెద్ద ఎత్తున ప్రజలు స్పందించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అని స్టాల్స్ నిర్వహించిన మహిళలు సంతోషంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు దీప,అపర?,చంద్రకళ, పద్మ,మంజుల,లక్ష్మి సాంబ,లీలా,పోలీస్ లక్ష్మి,రేష్మ,సరోజ, ఇఫత్,హసీనా,నూరి, సౌజన్య, సువర? ప్రతాప్, సునీల్, గంగారాం,శోభన్ బాబు, మనోహర్ రెడ్డి, పాటిల్ హనుమంత్ రెడ్డి,శివారెడ్డి,శ్రీనివాసులు, రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.



# చేపల అమ్మకాలకు పెరిగిన డిమాండ్.



**వెలుగోడు పల్లె వెలుగు** వెలుగోడు పట్టణంలోని స్థానిక జలాశయం వద్ద చేపల విక్రయాలకు డిమాండ్ నెలకొంది. రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ కలకాలం నేపథ్యంలో వెలుగోడు పట్టణంలోని చికెన్ దుకాణాల్లో దాదాపుగా అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి ప్రత్యామయంగా మటన్ చేపలు కొనుగోలు పై ప్రజలు ఆసక్తి చూపారు అందువల్ల వెలుగోడు జలాశయంలో చేపలకు డిమాండ్ నెలకొంది దీంతో ధరలను అధికంగా విక్రయిస్తున్నట్లు తెలిసింది.

# గడ్డివాములు దగ్ధం బాధకరం

## - టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె, ఫిబ్రవరి 16 పల్లె వెలుగు :** గడ్డివాములు దగ్ధం కావడం చాలా బాధాకరమని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రాయచోటి, పులివెందుల బైపాస్ రోడ్డు ఆనుకుని ఉన్న ఓ పెట్రోల్ బంకు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గడ్డివాములు, రెండు మోటార్ బైక్ లు దగ్ధమయ్యాయి. స్థానికులు గమనించి మంటలను ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నించిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దాదాపు రూ. 2 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని బాధితుడు దూద్ పీర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా గడ్డి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు. దీంతో విషయం తెలుసుకున్న టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డితో పాటు ఉపాధ్యక్షుడు వీరభద్ర, నాయకులు మహమ్మద్, డక్కారమేష్ లు బాధితున్ని పరామర్శించారు. బ్రతుకు తెరువు కోసం పెట్టుకున్న గడ్డివాములను గుర్తు తెలియని వ్యక్తులు అగ్గిపెట్టడం మంచి పద్ధతి కాదని, బాధితునికీ పరిహారం వచ్చేలా టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.



# సాహిత్య, కళా పోటిల్లో రానించడం హర్షణీయం

## - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె, ఫిబ్రవరి 16 పల్లె వెలుగు :** ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ, డీ-లీట్ క్లబ్ కీ చెందిన విద్యార్థులు సాహిత్య, కళా పోటీల్లో రానించడం హర్షణీయమని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. విజ్ఞాన్ మహెూత్సవం-2025లో భాగంగా గుంటూరు, వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించిన పోటీల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రతిభ చూపారు. జీవన్, శ్రీమన్నార్, కైసిఫ్, అఖిల్ అహ్మద్, రూపశ్రీ, ప్రణతి, లిఖితాంజలి, విజయభాస్కర్, అఖిల, సిద్ధార్థ, కులశేఖర్, కార్తీక్, యజ్ఞ లు రానించారు. క్విజ్ పోటీల్లో రెండో స్థానం, మాస్టర్ ఒరేటర్ లో మూడో స్థానం, టైక్వాండో లో రెండో స్థానం సాధించారు. వీరి పట్ల డైరెక్టర్, ఆంగ్ల అధ్యాపకులు మణికిరణ్ సంతోషం వ్యక్తం చేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తాం

## రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృషా?రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 16 పల్లె వెలుగు :** ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో త్వరలోనే ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహిస్తామని రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృషా?రెడ్డి అన్నారు . ఆళ్లగడ్డ పట్టణంలో రోటరీ క్లబ్ సాధారణ సమావేశం ఆదివారం రోటరీ క్లబ్ భవనంలో అధ్యక్షుడు రామకృషా?రెడ్డి ప్రధాన కార్యదర్శి రత్నరాజు ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా ప్రార్థనతో మొదలయింది ఈ సమావేశంలో అధ్యక్షులు రామకృషా?రెడ్డి రాబోయే రోటరీ క్లబ్ కు సంబంధించిన కార్యక్రమాల గురించి వివరించారు అలాగే రోటరీ క్లబ్ పూర్వపు అధ్యక్షులు దేవి శెట్టి హరీష్ బాబు జాతీయస్థాయిలో జరిగిన రోటరీ క్లబ్ సంబంధించిన పలు విషయాలను సభ్యులకు తెలిపారు త్వరలోనే ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని అధ్యక్షులు రామకృషా?రెడ్డి తెలిపారు, రాబోయే రోజుల్లో రోటరీ క్లబ్ తరఫున పలు కార్యక్రమాలను చేస్తామన్నారు అలాగే రోటరీ క్లబ్బు సభ్యుల సూచనలను సలహాలను తీసుకుంటామని వారన్నారు .ఆనవాయితీ ప్రకారం రోటరీ క్లబ్ తరఫున బహుమతులను డ్రా తీయగా పూర్వపు అధ్యక్షులు రోటరీ క్లబ్ సీనియర్ అధ్యాపకులు, శంకర్ రెడ్డి మరియు పోలేపల్లి సత్యనారాయణ విజేతలయ్యారు, బహుమతులను ప్రధానం చేశారు ఈ సమావేశానికి రోటరీ సభ్యులు బ్యాంకు బాలిరెడ్డి సుబ్బారెడ్డి ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి శబరీష్ సత్యం పేరూరు విజయ్ కుమార్ అధ్యాపకులు మల్లేశ్వర్ రెడ్డి న్యాయవాది సుబ్బారెడ్డి, మాటీవీ ప్రసాద్,

# ప్రత్యేకంగా సాక్షిగణపతి హోమం





**శ్రీశైలం ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** లోక కల్యాణం కోసం ప్రతీమాసంలో సంకటహరచతుర్థి రోజున దేవస్థానం సేవగా గణపతి హోమాన్ని నిర్వహించాలని నిర?యించడం జరిగింది. కాగా సంకటహరచతుర్థి సందరరేగా (16.02. 2025) ఉదయం గణపతి హోమం నిర్వహించబడింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. సంకటహర చతుర్థి సందరరేగా ఈ రోజు ఉదయం ముందుగా సాక్షిగణపతి వారికి విశేష అభిషేకం, అర్చనలు జరిపించబడ్డాయి. తరువాత గణపతి హోమం జరిపించబడింది. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి, హోమానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా అలవడుతుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు. ఈనాటి కార్యక్రమములో శ్రీస్వామిఅమ్మవార్ల ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, యం ఉమానాగేశ్వరశాస్త్రి మరియు సీనియర్ వేదపండితులు గంటి రాధక ృష?శర్మ, అర్చకులు, వేదపండితులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# శ్రీశైలంలో సాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం . ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** :శ్రీశైలం సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా ఆదివారం నర్తన డాన్సు అకాడమీ, విజయవాడ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది.

ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, శివాష్టకం, శివోహం, అంబాపరాకులు, శంకర శ్రీగిరివాసా తదితర గీతాలకు, అష్టకాలకు భవ్యసత్యశ్రీ, భవ్య, లహరి, అక్షర, అలకనంద, తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు.

శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో నిర్వహించబడుతున్నాయి.

# గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి..




## పాఠశాల ఎదుట తల్లిదండ్రుల బంధువులతో ఆందోళన

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి సోయం వినీత్ (14) మ ృతిచెందిన విషయం తెలిసిందే. పేరూరు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి వినీత్ కు మంగళవారం నుండి జ్వరంతో బాధపడుతున్నారు విద్యార్థిని చూసిన హాస్టల్ వార్డెన్ జ్వరం మాత్రలు వేశారు. జ్వరం విషమించడంతో ఏటూరు నాగారం ఆస్పత్రికి తరలించే క్రమంలో మ ృతి చెందారు విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు మాకు సమాచారం ఇవ్వలేదు మేము మా కొడుకును తీసుకుపోయి వారి చేతిలో వదిలేసి వారి బాగోగులు చూసుకోమని వారిపై ఉన్న నమ్మకం ధైర్యంతో మేము ఇంటికి వస్తాము. కానీ టీచర్స్ వార్డెన్ పట్టించుకోకపోవడంతోనే తన కొడుకు



మరణించాడని తల్లిదండ్రులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా విద్యార్థి మ ృతిపై ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. విద్యార్థికి న్యాయం జరిగేదాకా పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని ఆదివాసి సంఘాలు డిమాండ్ చేశారు.

# ప్రజా పాలన సేవా కేంద్రంలో ఫిబ్రవరి 16 నుండి 28 వరకు దరఖాస్తు సమర్పించవచ్చు.

**దమ్మాయిగూడ పల్లె వెలుగు ఫిబ్రవరి 16:** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి దమ్మాయిగూడ పురపాలక సంఘం ప్రజలకు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే లో గతంలో పాల్గొనని కుటుంబాలు స్వఛ్ఛందంగా మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రంలో ఫిబ్రవరి 16 నుండి 28 వరకు దరఖాస్తు సమర్పించవచ్చు.లి దమ్మాయిగూడ పురపాలక సంఘ కార్యాలయము లో ప్రజా పాలన సేవా కేంద్రం యందు ప్రజాపాలన దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి. దరఖాస్తులు సమర్పించడానికి మున్సిపల్ ఆఫీసు నుండి ఇల్లు దూరంగా ఉన్నవారు మున్సిపల్ పౌర సేవా కేంద్రం ఫోన్ నెంబర్ 9154075624 ఫోన్ చేసి మీ అడ్రస్ ను తెలిపినచో మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ మీ ఇంటికి వచ్చి దరఖాస్తులు నింపి డాటా ఎంట్రీ చేయించబడును. గత సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేలో దరఖాస్తు చేయని వారు మాత్రమే ఇట్టి అవకాశంను సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోగలరు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఫిబ్రవరి 16 నుండి 28 వరకు మున్సిపల్ కార్యాలయ యందు ప్రజాపాలన సేవ కేంద్రంలో మున్సిపల్ సిబ్బంది దరఖాస్తు ఫామ్ తో సిద్ధంగా ఉంటారు సర్వే ఫారం ను నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు దమ్మాయిగూడ మున్సిపల్ ప్రజలందరికి దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఏ.నాగమణి తెలియజేయడం జరిగింది.

# వరప్రసాద్ కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని నెహ్రూ విదికి చెందిన టిడిపి కార్యకర్త వ్యాపారస్తులు వరప్రసాద్ అమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆదివారం మ ృతి చెందారు సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వరప్రసాద్ ఇంటికి వెళ్లి మ ృతురాలికి పూలమాలవేసి నివాళులర్పించారు.. వరప్రసాద్ కుటుంబాన్ని ఓదార్చి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# శ్రీశైలం దేవస్థానం లో పల్లకి ఉత్సవం



**16 పల్లె వెలుగు** లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు 16.2.2025రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లణీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన. సేవగా (సర్కారి సేవగా జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచని మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని వినిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూల జరిపించబడుతుంది... ఆనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వెంచేబు వేయించి శాస్త్రోక్షంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.



# రుద్రకోడూరు క్షేత్రానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు.



**వెలుగోడు ఫిబ్రవరి 16 పల్లె వెలుగు :** నల్ల కాల్వ గ్రామంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ రుద్రాణి సమేత రుద్ర కోటేశ్వర స్వామి క్షేత్రానికి ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసులు నడిపేందుకు చర్యలు చేపట్టారు ఇందులో భాగంగా ఇటీవల క్షేత్రానికి ఆర్టీసీ బస్సు రాకపోకలపై రాయల్ రన్ నిర్వహించారు. వాగులు వంకలు దారి మధ్యలో విరిగిపడిన చెట్లు తదితర వాటిని పరిశీలించారు 8 బస్సులను నడప నున్నట్లు తెలిపారు

# ఆశ్రమ పాఠశాల వార్డెన్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థి మృతి

## పాఠశాల వార్డెన్ ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి :

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్




**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామ పరిధిలో బాలుర అశ్రమ పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి మ ృతి పట్ల నిర్లక్ష్యం వహించిన ఆశ్రమ పాఠశాల వార్డెన్ మరియు హెచ్ఎం ను వెంటనే సస్పెండ్ చేసి విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కమిటీ కార్యదర్శి కుమ్మరి సాగర్ డిమాండ్ చేశారు ఈ సందరరేగా సాగర్ మాట్లాడుతూ విద్యార్థి మ ృతికి కారణమైన వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తున్న ఐటీడీఏ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లేకపోవడం వలన ఇలాంటి నిర్లక్ష్యపు సంఘటనలు జరుగుతుందని వారు అన్నారు నెలకు మూడుసార్లు మెడికల్ క్యాంపులు హాస్టల్స్ లో నిర్వహించాలి. పరిశుభ్రత లోపం వలన జ్వరాలు వస్తుంటాయి. కాబట్టి ఐటీడీఏ జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుని ఆరోగ్య సమస్యలు గానీ ఇతర సమస్యలు గానీ ఉంటే విద్యార్థులకు. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలనే ఆలోచన లేక ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఈరోజు జరిగిన సంఘటనకు న్యాయం చేయాలని విద్యార్థి మ ృతికి కారణమైన వారిని వెంటనే విధుల నుంచి తొలగించి మ ృతి చెందిన విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని తల్లిదండ్రులకు న్యాయం చేయాలి స్థానికంగా వార్డెన్ మరియు హెచ్ఎం ఆశ్రమ పాఠశాలలో ఉండాలని వారు డిమాండ్ చేశారు ఇటువంటి సమస్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు విద్యార్థుల సమస్యల పరిష్కరించని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఐటీడీఏ ముట్టడి నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు

# జగన్ నివాసం వద్ద గడ్డి 'దహనం'పై సందేహాలు

**పోలీసులు రెండుసార్లు నోటీసులిచ్చినా సీసీ ఫుటేజీ ఇవ్వని వైసీపీ కార్యాలయం**

**కెమెరాలు సరిగా పని చేయడం లేదని ఆ పార్టీ నేతల వివరణ**

తాడేపల్లిలోని మాజీ సీఎం జగన్ నివాసం వద్ద గడ్డి దహనం ఘటనలో సొంత పార్టీ వారి ప్రమేయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జగన్ నివాసం వద్ద ఉన్న రెండు సీసీ కెమెరా ఫుటేజీ ఇవ్వాలని పోలీసులు రెండు దఫాలు నోటీసులు ఇచ్చినా ఇంతవరకు ఇవ్వకపోవడంతో అనుమానాలకు బలం చేకూరుతోంది. ఈ నెల 5న జగన్ నివాసం బయట గార్డెనింగ్ వద్ద ఎండిపోయిన గడ్డి కాలిపోయింది. దీనిపై వైసీపీ నాయకులు రాద్ధాంతం చేశారు. ఏదో కుట్ర చేస్తున్నారంటూ ఆరోపించారు. వైసీపీ నేతల ఆరోపణలపై ప్రభుత్వం కూడా సీరియస్‌గా స్పందించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, అందుకు కారణాలు వెలికితీసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పోలీసులు ఘటన మిస్టరీ ఛేదించాలని ప్రయత్నిస్తున్నారు. ముందుగా ఆ రోడ్డులో ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించారు. గడ్డి దహనమైన ప్రాంతంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో ఈ ఘటనకు దారి తీసిన కారణాలు వెల్లడి కాలేదు. ఈ నెల 7న జగన్ నివాసం వద్ద ఉన్న రెండు సీసీ కెమెరా ఫుటేజీలను ఇవ్వాల్సిందిగా పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే వైసీపీ నుంచి కాని, జగన్ నివాసం నుంచి కాని ఏ స్పందనా రాలేదు. దీంతో ఈ నెల 10న మరోసారి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఆ మరుసటి రోజు 11వ తేదీన వైసీపీ నాయకులు పోలీసులను కలిసి జగన్ నివాసం వద్ద ఉన్న సీసీ కెమెరాలు సరిగా పనిచేయడం లేదని చెప్పారు. ఐదో తేదీన జగన్ నివాసం వద్ద విజయవాడ కార్పొరేటర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వైసీపీ కార్పొరేటర్లు ఎవరెవరు వచ్చారో తెలియజేశారు. ఏవైనా వివరాలు కావాలంటే చెబుతామని, సీసీ కెమెరా ఫుటేజీ మాత్రం లేదని చెప్పారు. దీంతో వైసీపీ నేతల వ్యవహారంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



**హై సెక్యూరిటీ జోన్‌లో...** మాజీ సీఎం జగన్ నివాసం హై సెక్యూరిటీ జోన్‌లో ఉంది. అక్కడ ఆకతాయిలు లేదా రాజకీయ ప్రత్యర్థులు గడ్డి దహనం చేసేందుకు సాహసం చేసే అవకాశమే ఉండదు. అంతేగాక మాజీ సీఎం ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు తప్పనిసరిగా పని చేస్తాయని పోలీసులు అంటున్నారు. గడ్డి దహనానికి సంబంధించిన ద ృశ్యాలు తప్పనిసరిగా రికార్డయి ఉంటాయని భావిస్తున్నారు. గడ్డి దహనం జరిగిన ద ృశ్యాలను ఇప్పటికే వారు చూసి ఉంటారని, అందువల్లే ఆయా ఫుటేజీలను ఇవ్వడానికి వెనుకాడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పెట్టుబడులకు ఏపీ అనుకూలం



చేనేతరంగ అభివృద్ధికి టెక్స్‌టైల్ పాలసీ

**దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలతో మంత్రి సవిత**

**అమరావతి, ఫిబ్రవరి 16** ఆంధ్రప్రదేశ్‌లో చేనేతరంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు టెక్స్‌టైల్ పాలసీ తీసుకొచ్చారని, పెట్టుబడులకు రాష్ట్రం అనువైన ప్రాంతమని బీసీ సంక్షేమ, చేనేత జౌళ్ల శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. దేశ విదేశాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూకేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నాయని, వాటి మార్కెటింగ్‌కు రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్‌పోలు నిర్వహిస్తున్న తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్‌టైల్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రారుతీ అందిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను ద ృష్టిలో పెట్టుకుని అమెజాన్, మింత్రా, ఫ్లిప్‌కార్ట్, జియోమార్ట్ వంటి ఏడు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో 20 ఆప్కో షోరూమ్‌ల ద్వారా డోర్ డెలివరీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో ఏపీ చేనేత జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి పాల్గొన్నారు.

# ఇద్దరు టీటీడీ మాజీ ముఖ్యులకు లుకౌట్ నోటీసులు?!

**లడ్డూ కేసులో అనుమానితుల బ్యాంకు ఖాతాలపై సిట్ ద ృష్టి**

**కాల్ డేటా తెప్పించి విశ్లేషించనున్న అధికారులు**

**ఒకరు అధికారి.. మరొకరు పాలకమండలి సభ్యుడు**

**తిరుపతి, ఫిబ్రవరి 16**: శ్రీవారి లడ్డూ తయారీకి నాణ్యతలేని నెయ్యి సరఫరా చేశారన్న ఆరోపణలపై దర్యాప్తు చేపట్టిన సిట్ అధికారులు టీటీడీలో ఇదివరకు కీలకంగా వ్యవహరించిన ఇద్దరిపై లుకౌట్ నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. గత వైసీపీ హయాంలో టీటీడీలో పనిచేసిన ఓ కీలక అధికారితోపాటు, పాలకమండలికి చెందిన ఓ ముఖ్యవ్యక్తికి నోటీసులు జారీ కానున్నాయి. కల్తీ నెయ్యి సరఫరా ఒప్పందాల్లో ఇప్పటికే సిట్ అధికారులు వీరిద్దరి పాత్రను ప్రాథమికంగా నిర్ధారించుకున్నారని, వారు తప్పించుకునే వీలులేకుండా ముందు జాగ్రత్తగా లుకౌట్ నోటీసులు జారీ చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది. గతంలో టీటీడీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించిన పాలకమండలి సభ్యుడొకరు గత వైసీపీ హయాంలో టీటీడీ ముఖ్య అధికారితో అత్యంత సన్నిహితంగా మెలిగినట్లు సిట్ గుర్తించింది. వారి మధ్య పరిచయం బంధుత్వంగా మారే పరిస్థితి కూడా కనిపించింది. ఆ వ్యక్తి నెయ్యి సరఫరాకు సంబంధించిన డెయిరీల తరఫున టీటీడీతో ఒప్పందాలు కుదర్చడంలో కీలక పాత్ర పోషించినట్టు భావిస్తోంది. ఆ దిశగా వారి ఖాతాలను, ఖాతాల ద్వారా జరిగిన లావాదేవీలను పరిశీలిస్తోంది. డెయిరీల నిర్వాహకులు, మధ్యవర్తులు, టీటీడీకి చెందిన అధికార, అనధికారుల మధ్య జరిగిన ఫోన్ కాల్ డేటాను సేకరించి విశ్లేషించే పనిలో పడింది.



**తిరస్కరించిన నెయ్యి ట్యాంకర్లనూ తిరిగి తెప్పించుకున్నారా?** కేసు దర్యాప్తులో సిట్ అధికారులు ఆసక్తికరమైన అంశాన్ని గుర్తించినట్టు సమాచారం. నెయ్యి నాణ్యంగా లేదని టీటీడీ ల్యాబ్ రిపోర్టు ఇచ్చినప్పటికీ పాలకమండలికి చెందిన ఓ కీలక వ్యక్తి జోక్యం చేసుకుని ఆ విభాగం నిపుణులతో నెయ్యి నాణ్యత బాగుందంటూ లిఖితపూర్వకంగా స్టేట్‌మెంట్ ఇప్పించి దాని ఆధారంగా వెనక్కి పంపిన ట్యాంకర్లను తిరిగి రప్పించి నెయ్యి తీసుకున్నట్టు తెలిసింది. ఆ నెయ్యికి టీటీడీ నుంచీ బిల్లులు బ్యాంకు ద్వారా కాకుండా నగదు రూపంలో చెల్లింపులు చేసినట్టు సిట్ గుర్తించిందని తెలిసింది.

**నిందితుల బెయిల్ పిటిషన్‌పై నేడు విచారణ** కల్తీనెయ్యి కేసులో నిందితుల బెయిల్ పిటిషన్‌పై నేడు విచారణ జరగనుంది. ఈ నెల 9న కల్తీ నెయ్యి కేసులో ఏ2 నుంచీ ఏ5 దాకా నిందితులు రాజశేఖరన్, పొమిల్ జైన్, విపిన్ జైన్, వినయ్‌కాంత్ చావడాను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తిరుపతి జ్యుడిషియల్ కస్టడీలో వున్న వారికి బెయిల్ కోసం వారి తరపు న్యాయవాదులు 10న పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై నేడు కోర్టు విచారించనుంది. గత 14 శుక్రవారం నుంచీ ఐదు రోజుల పాటు నిందితులను విచారణ నిమిత్తం సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఈ కస్టడీ 18న మంగళవారం ముగియనుంది. దీంతో నేడు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర‌్భంగా కోర్టు ఏ నిర?యం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే!.

**నిందితులకు రుయాలో వైద్య పరీక్షలు** కల్తీ నెయ్యి సరఫరా కేసులో అరెస్టయి కస్టడీలో ఉన్న నలుగురు నిందితులనూ ఆదివారం వైద్య పరీక్షల నిమిత్తం తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అందరి ఆరోగ్యం బాగానే ఉందని నిర్ధారించారు. అయితే హ ృదయ సంబంధ సమస్య ఉన్నట్లుగా భావిస్తున్న ఏ2 నిందితుడు ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖరన్‌కు మాత్రం సంబంధిత మందులు వాడాల్సిందిగా సూచించారు. అనంతరం నిందితులను తిరిగి సిట్ కార్యాలయానికి తరలించారు.

## విశాఖలో పింక్ సఖీ శారీ వాక్

**క్యాన్సర్‌ను అధిగమించడం సాధ్యమేనని ప్రముఖ సినీ నటి, లైఫ్ అగైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు గౌతమి పేర్కొన్నారు. క్యాన్సర్ రహిత సమాజం రావాలని ఆమె ఆకాంక్షించారు.**

**విశాఖలో పింక్ సఖీ శారీ వాక్**

**పాల్గొన్న సినీనటి గౌతమి**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 16** భయాన్ని వీడి పోరాడితే క్యాన్సర్‌ను అధిగమించడం సాధ్యమేనని ప్రముఖ సినీ నటి, లైఫ్ అగైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు గౌతమి పేర్కొన్నారు. క్యాన్సర్ రహిత సమాజం రావాలని ఆమె ఆకాంక్షించారు. విశాఖ బీచ్ రోడ్డులో ఆదివారం క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ 'పింక్ సఖీ శారీ వాక్' నిర్వహించారు. ఈ సందర‌్భంగా గౌతమి మాట్లాడుతూ.. క్యాన్సర్‌పై కొన్ని అపోహలున్నాయని, దీనిపై అవగాహన పెంచుకుంటే భయాన్ని అధిగమించవచ్చని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, గురుద్వార్ సత్సంగ్ అధ్యక్షుడు పీఎస్ ఆనంద్, ఏజ్ కేర్ ఫౌండేషన్ ప్రతినిధి ఎన్ఎస్ రాజు, రవీంద్ర, వరుణ్ గ్రూప్ సంస్థల చైర్మన్ ఎస్పీ ప్రభుకిశోర్ తదితరులు పాల్గొన్నారు.



## జీబీఎస్ వ్యాధిపై ఆందోళన వద్దు... ఇప్పటికే సీఎం సమీక్ష చేశారు: మంత్రి బాలవీరాంజనేయస్వామి

**ఏపీలో గులియన్ బారే సింద్రోమ్ కలకలం**

**గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళ మ ృతి**

**మ ృతి చెందిన మహిళ స్వస్థలం ప్రకాశం జిల్లా అలసందలపల్లి**



గులియన్ బారే సింద్రోమ్ (జీబీఎస్)తో గుంటూరులో ఓ మహిళ మ ృతి చెందింది. మ ృతి చెందిన మహిళ స్వస్థలం ప్రకాశం జిల్లా అలసందలపల్లి అని గుర్తించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ ఆ మహిళ మ ృతి చెందింది. ఏపీలో జీబీఎస్ కేసులు పెరుగుతుండడంపట్ల ప్రజల్లో భయం నెలకొంది. ఈ నేపథ్యంలో, మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి స్పందించారు. జీబీఎస్ వ్యాధి పట్ల ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. ఇది అంటువ్యాధి కాదని స్పష్టం చేశారు. గులియన్ బారే సింద్రోమ్ వ్యాధికి అన్ని ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. ఎవరికైనా జీబీఎస్ లక్షణాలు ఉంటే డాక్టర్లు తగిన వైద్యం అందించాలని అన్నారు. జీబీఎస్ పై సీఎం చంద్రబాబు ఇప్పటికే సమీక్ష నిర్వహించారని, ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని మంత్రి బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. జీబీఎస్ వ్యాధిపై ప్రజల్లో అపోహలు తొలగించాలని పేర్కొన్నారు.

## నమస్తే తెలంగాణ ఎడిటర్ కుమారుడి వివాహానికి హాజరైన కేటీఆర్...

**సిద్ధిపేటలో వివాహం**

**వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్**

**కేటీఆర్ తో సెల్ఫీలకు పోటీలు పడిన జనాలు**



నమస్తే తెలంగాణ దినపత్రిక ఎడిటర్ తిగుళ్ల క ృష?మూర్తి కుమారుడు శ్రీకర్, మనస్విని వివాహం ఇవాళ సిద్ధిపేటలో జరిగింది. ఇక్కడి పోలీస్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన వివాహానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. నూతన దంపతులు శ్రీకర్, మనస్వినికి ఆశీస్సులు అందించారు. కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న ఆ జంటకు శు భాకాంక్షలు తెలిపారు. కాగా, ఈ పెళ్లికి వచ్చిన వారు కేటీఆర్ తో సెల్ఫీలు దిగేందుకు పోటీలు పడ్డారు. అయితే, కేటీఆర్ ఎంతో ఓపికతో అందరికీ సెల్ఫీలు ఇచ్చారు.

## అలాంటి అధికారులు ఇప్పుడు కనిపించడంలేదు: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమం**

**లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి**

**అప్పట్లో అధికారులు నేతలకు దిశానిర్దేశం చేసేవారని వెల్లడి**

**తప్పులు చేద్దాం అని చెప్పేవాళ్లే ఎక్కువయ్యారని చమత్కారం**




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం.గోపాలక ృష? రాసిన లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ గా, మండలి సభ్యుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఇప్పుడు సీఎంగా అనేకమంది అధికారులను చూస్తూ వస్తున్నానని తెలిపారు. అప్పట్లో అధికారులు ప్రజల మధ్యనే గడిపేవారని అన్నారు. ప్రజాసేవ దిశగా నాయకులకు ఆ అధికారులు దిశానిర్దేశం చేసేవారని వివరించారు. ప్రజలను ఆనందింపజేసేందుకు నేతలు అనేక హామీలు ఇస్తుంటారని, కానీ ఆ హామీల సాధ్యాసాధ్యాలు, లోటుపాట్లను వివరించి నేతలను సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ ఇప్పుడు అలాంటి అధికారులు కనిపించడంలేదని విచారం వ్యక్తం చేశారు. తప్పు చేయొద్దు అని చెప్పేవాళ్లకంటే... మూడు తప్పులు చేద్దాం అని చెప్పేవారే ఎక్కువగా ఉన్నారని సరదాగా వ్యాఖ్యానించారు. కొత్త అధికారులు సీనియర్లను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. అధికారులు ఏసీ గదుల్లో ఉంటే పాలన ముందుకు వెళ్లదని, అధికారులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని హితవు పలికారు.

## చాన్నాళ్ల తర్వాత తెరపైకి వచ్చిన కేశినేని నాని



గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరి, లోక్ సభ ఎన్నికల్లో ఓటమిపాలైన విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని చాన్నాళ్ల తర్వాత తెరపైకి వచ్చారు. గత ఎన్నికల్లో తమ్ముడు కేశినేని చిన్ని (శివనాథ్) చేతిలో ఓటమిపాలయ్యాక రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆ మేరకు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటన కూడా చేశారు. తాజాగా, నందిగామలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను రాజకీయాల నుంచి తప్పుకున్నా, ప్రజా సేవను మాత్రం వీడలేదని స్పష్టం చేశారు. పదవిలో లేకపోయినా ప్రజలకు అందుబాటులోనే ఉంటానని పేర్కొన్నారు. గత పదేళ్లు ఎవరి దగ్గరా కప్పు టీ కూడా తాగకుండా పనిచేశానని వ్యాఖ్యానించారు. తనకు బెజవాడ అంటే పిచ్చి అని అన్నారు. విజయవాడ తనకు రెండు సార్లు ఎంపీగా అవకాశం ఇచ్చిందని, నగర అభివ ృద్ధికి ఎప్పటికీ కట్టుబడి ఉంటానని తెలిపారు. అసాధ్యం అనుకున్న దుర్గ గుడి ఫ్లై ఓవర్ ను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో కలిసి సాకారం చేశానని చెప్పుకొచ్చారు. కాగా, గతంలో తాను అనేక పనులు చేసినా, వాటిని విస్మరించారని కేశినేని నాని విచారం వ్యక్తం చేశారు.

# బెట్టింగ్, లోన్‌యాప్‌లపై సీపీ దృష్టి

**డౌన్‌లోడ్ చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా**

**ఐపీ ఆధారంగా గుర్తించాలని నిర?యం**

**సాధ్యాసాధ్యాలపై సాంకేతిక నిపుణులతో చర్చ**

**ఐపీఎల్ నేపథ్యంలో బెట్టింగ్‌కు ముకుతాడు వేయాలని సీపీ యోచన**


**విశాఖపట్నం,** ఎంతోమంది జీవితాలను అతలాకుతలం చేస్తున్న బెట్టింగ్, లోన్‌యాప్‌లకు నగరంలో అడ్డుకట్టవేయాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి భావిస్తున్నారు. ఆయా యాప్‌లను డౌన్‌లోడ్‌చేసే వారిని గుర్తించగలిగితే పూర్తిస్థాయిలో అరికట్టగలమని యోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర పరిధిలో గూగుల్ ప్లేస్టోర్ నుంచి అలాంటి యాప్‌లను డౌన్‌లోడ్‌చేసే వారిని గుర్తించేందుకు గల సాధ్యాసాధ్యాలపై సాంకేతిక నిపుణులతో ప్రాథమికంగా చర్చించాలని నిర?యించారు. నగరంలో బెట్టింగ్ ముఠాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక మ్యాచ్‌పై ఆన్‌లైన్‌లో బెట్టింగ్ జరుగుతోంది. ఇది లాభసాటిగా మారడంతో చాలామంది బుకీల అవతారం ఎత్తి మొబైల్‌యాప్‌ల ద్వారా కార్యకలాపాలు సాగిస్తున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో చాలామంది బెట్టింగ్‌కు బానిసలుగా మారుతున్నారు. ఒకసారి పోగొట్టుకున్న డబ్బును తిరిగి ఎలాగైనా గెలుచుకోవాలనే కసితో అప్పులుచేసి మరీ బెట్టింగ్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో చేసిన అప్పులు తీర్చే దారిలేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. మరికొందరైతే కుటుంబసభ్యుల ఆభరణాలు, ఆస్తులను విక్రయించి కుటుంబాన్ని రోడ్డున పడేస్తున్నారు.




**గత నెలలో బయటపడిన ముఠా** గతనెల 17న పెదవాల్తేరులోని ఒక అపార్ట్‌మెంట్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీని టాస్క్‌ఫోర్స్, సైబర్‌క్రైమ్ పోలీసులు కలిసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు అతని వద్ద లభించిన ఆధారాలను బట్టి శివాజీపాలెం, పెదవాల్తేరు, ఇసుకతోటకు చెందిన కొంతమంది బుకీలుగా మారి బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. వివిధ బ్యాంకు ఖాతాల ద్వారా సుమారు రూ.400 కోట్లు విలువైన బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్టు తేల్చారు. ఈ కేసులో ఇంతవరకు 12 మందిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. మరికొందరి కోసం గాలిస్తున్నారు. ఈ ఉదంతం నగరంలో బెట్టింగ్ ఏస్థాయిలో జరుగుతుందనేదాన్ని బయటపెట్టింది.

**క్రికెట్ టోర్నీల నేపథ్యంలో...** ఇలాంటి బెట్టింగ్ ముఠాలకు నగరంలో చోటులేకుండా చేయాలని సీపీ శంఖబ్రతబాగ్చి కంకణం కట్టుకున్నారు. అందుకోసం తీసుకోవాల్సిన చర్యలు, నిఘా పెట్టాల్సిన వ్యక్తులపై టాస్క్‌ఫోర్స్, సైబర్‌క్రైమ్ అధికారులకు సూచనలు జారీ చేశారు. చాంపియన్స్ ట్రోఫీ, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌లు ప్రారంభం కానున్న నేపథ్యంలో బెట్టింగ్ జోరు పెరిగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఐపీఎల్ ప్రారంభమైతే చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ బెట్టింగ్‌కు దిగడం పరిపాటనే భావన ఉంది. ఐపీఎల్ పూర్తయ్యేసరికి ఎంతోమంది బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోతుంటారే ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో బెట్టింగ్‌ను కట్టడిచేసేలా పూర్తిస్థాయిలో నిఘా పెట్టాలని సీపీ అధికారులను ఆదేశించారు.

**సాంకేతికత సాయంతో...** బెట్టింగ్ అంతా మొబైల్‌యాప్‌ల ద్వారానే జరుగుతుండడంతో ఆయా యాప్‌లను గుర్తించి, వాటిని నగరంలో డౌన్‌లోడ్ చేసుకుంటున్న వారిని పట్టుకోగలిగితే లక్ష్యం చేరవచ్చని సీపీ భావిస్తున్నారు. ఇందుకోసం నగర పరిధిలోని ఇంటర్నెట్ వినియోగించే సెల్‌ఫోన్‌లు, కంప్యూటర్, లాప్‌టాప్‌ల ఐపీ నంబర్లు ఆధారంగా గూగుల్‌ప్లేస్టోర్‌లో బెట్టింగ్‌యాప్‌లను బ్రౌజింగ్‌చేసే వారిని గుర్తించడంపై దృష్టిపెట్టారు. అలా గుర్తించేందుకు అవకాశం ఉందా? లేదా? అనేదానిపై కొంతమంది సాంకేతిక నిపుణులు, వెబ్‌సైట్ల డిజైనర్లతో సీపీ ప్రాథమికంగా చర్చించినట్టు ప్రచారం జరుగుతోంది. అలాగే ఇన్‌స్టెంట్ లోన్ పేరుతో భారీస్థాయిలో మోసాలు జరుగుతుండడంతో వాటిపైనా సీపీ దృష్టిపెట్టారని పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇన్‌స్టెంట్ లోన్ తీసుకోవాలంటే మొబైల్ యాప్‌లను డౌన్‌లోడ్‌చేసుకోవాల్సిందే. కాబట్టి అలాంటి యాప్‌లను డౌన్‌లోడ్‌చేసేవారిని గుర్తించాలని సీపీ సాంకేతిక నిపుణుల వద్ద అభిప్రాయపడినట్టు పేర్కొంటున్నారు. ఒకవేళ బెట్టింగ్, లోన్‌యాప్‌ల డౌన్‌లోడ్‌లను ఐపీ నంబర్ల ఆధారంగా గుర్తించే అవకాశం ఉంటే నగరంలో బెట్టింగ్, లోన్‌యాప్‌ల ఆగడాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్టపడడం ఖాయమని పోలీసు అధికారులు అభిప్రాయపడుతున్నారు.




## ఇంజెక్షన్లు లేవు..!

**ప్రభుత్వాస్పత్రుల్లో సూది మందుల కొరత**

**జీబీఎస్ చికిత్సలో కీలకమైన ఇమ్యునోగ్లోబలిన్**

**గుంటూరులో తప్ప మరెక్కడా దొరకని వైనం**

**టెనెక్టెప్లేస్, ఫ్యాక్టర్, ఇన్సులిన్లకూ కరువే**

**బయట కొనుక్కోవాలంటున్న వైద్యులు**

రాష్ట్రంలో గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) రోగులు పెరుగుతున్నారు. లక్షణాలు తీవ్రంగా ఉన్న వారికి ఇమ్యునోగ్లోబలిన్ ఇంజెక్షన్ ఇస్తే ప్రాణాలు కాపాడవచ్చు..! గుండె పోటు మరణాలను తగ్గించేందుకు టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్స్ చాలా కీలకం. వీటితోపాటు హీమోఫీలియా రోగులకు ఫ్యాక్టర్ ఇంజెక్షన్లు, షుగర్ రోగులకు ఇన్సులిన్.. ఇలా రోగులకు ప్రాణాధారమైన ఇంజెక్షన్లేవీ ప్రభుత్వాస్పత్రుల్లో ఉండడం లేదు. దాదాపు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లోనూ ఇంజెక్షన్ల కొరత తీవ్రంగా వేధిస్తోంది.

**అమరావతి** ఓవైపు జీబీఎస్ కేసులు.. మరోవైపు నానాటికీ పెరిగిపోతున్న గుండె జబ్బులు.. మధుమేహ బాధితులు.. ఇలాంటి కీలక సమయంలో అందరి అవసరాలకూ కావలసిన ఇంజెక్షన్ల కొరత ప్రభుత్వాస్పత్రులను వేధిస్తోంది. ప్రజారోగ్యం దృష్ట్యా అత్యవసర మందులు, ఇంజెక్షన్లను ప్రభుత్వం అందుబాటులో ఉంచుకోవాలి. కానీ.. ప్రస్తుతం రాష్ట్రంలో రెండు నెలలుగా ఇంజెక్షన్ల కొరత నెలకొంది. రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీఎంఎసఐడీసీ) నుంచి సరిపడా సప్లయ్ లేక ప్రభుత్వాస్పత్రుల్లో కీలకమైన ఇంజెక్షన్లు అందుబాటులో ఉండడం లేదు. దీంతో వైద్యులు కొంతమంది రోగులకు వాటిని బయట కొనుక్కోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా జీబీఎస్ చికిత్సలో కీలకమైన ఇమ్యునోగ్లోబలిన్, షుగర్ రోగులకు కావాలసిన ఇన్సులిన్లు, హీమోఫీలియా రోగులకిచ్చే ఫ్యాక్టర్ ఇంజెక్షన్లతోపాటు పాటు స్టెమి కార్యక్రమంలో ఉపయోగించే టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ల కొరత అధికంగా ఉంది. ప్రస్తుతం జీబీఎస్ వ్యాప్తి కలకలం రేపుతోంది. దీని నివారణకు ఉపయోగించే ఇంజెక్షన్లలో ఇమ్యునోగ్లోబలిన్ ఒకటి. ఇలాంటి సమయంలో ఇంజెక్షన్లు అందుబాటులో ఉంచుకోవాలి. అయితే గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాత్రమే ఇమ్యునోగ్లోబలిన్ ఇంజెక్షన్లను అధికారులు స్థానికంగా కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుతున్నారు. మిగిలిన ఆస్పత్రుల్లో మాత్రం వీటి కొరత తీవ్రంగా ఉంది. వీటి సరఫరాలో ఏపీఎంఎస్ ఐడీసీ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో పాటు షుగర్ రోగులకు ఉపయోగించే ఇన్సులిన్ కొరత కూడా ఉంది. దీని ధర మార్కెట్‌లో అధికంగా ఉంటుంది. కాబట్టి సాధారణ ప్రజలు వాటిని కొనుగోలు చేసి వాడలేని పరిస్థితి. అలాగే ప్రభుత్వాస్పత్రుల్లో హీమోఫీలియా రోగులకు ఉపయోగించే ఫ్యాక్టర్ ఇంజెక్షన్లను డయాలసిస్ రోగులకు కూడా ఇస్తున్నారు. వీటికి కూడా కొరత ఏర్పడింది. ఏపీఎంఎసఐడీసీ నుంచి డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేకపోవడంతో వైద్యులు కూడా చేతులెత్తేస్తున్నారు.


**స్టెమీలోనూ అంతే...** గుండె సంబంధిత సమస్యలు వచ్చినప్పుడు వెంటనే స్పందించి, రోగులను ప్రాణాప్రాయం నుంచి కాపాడేందుకు ఆరోగ్యశాఖ స్టెమీ-ఏపీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా ఎవరికైనా రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టి గుండె పోటు వచ్చినప్పుడు వెంటనే టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు. ఈ ఇంజెక్షన్ ధర కూడా చాలా ఎక్కువ. గతంలో ఈ ఇంజెక్షన్ హృద్రోగులకు మాత్రమే ఉపయోగించేవారు. ప్రస్తుతం న్యూరాలజీ, గ్యాస్ట్రో, జనరల్ మెడిసిన్ విభాగాల రోగులకూ వాడుతున్నారు. సాధారణంగానే ఈ ఇంజెక్షన్ల కొరత తీవ్రంగా ఉంటుంది. ఇప్పుడు మిగిలిన విభాగాల రోగులకు కూడా వాడడంతో కొరత మరింత ఎక్కువైంది. టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ సరఫరా చేసే కంపెనీకి ఏపీఎంఎసఐడీసీ భారీగా బకాయిలు పడినట్లు తెలుస్తోంది. దీంతో సదరు కంపెనీ ఇంజెక్షన్ల సరఫరా పూర్తిస్థాయిలో చేయడం లేదు.

# రెవెన్యూ అధికారులకు షోకాజ్


**ఈ నెల 22న విశాఖ జేసీ ఎదుట హాజరుకావాలని కలెక్టర్ ఆదేశాలు**

**విశాఖలో ప్రభుత్వ భూ రికార్డుల ట్యాంపర్ వ్యవహారంలో కదలిక**

**విశాఖపట్నం/కొమ్మాది, ఫిబ్రవరి 16** విశాఖపట్నంలో భూముల రికార్డులను స్కానింగ్ చేసి భద్రపరిచే క్రమంలో వాటిని ట్యాంపర్ చేసిన వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రికార్డులు స్కానింగ్ చేసే సమయంలో మోసపూరితంగా వ్యవహరించిన ఏడుగురు అధికారులు, ఉద్యోగులకు ప్రభుత్వం తాజాగా షోకాజ్ నోటీసులు జారీచేసింది. ఈ నెల 22న విశాఖపట్నం జాయింట్ కలెక్టర్(జేసీ) ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. రెవెన్యూ రికార్డులు పాడైపోతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రికార్డులను స్కానింగ్ చేసి భద్రపరచాలని 20 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం నిర?యించింది. దీంతో విశాఖ రూరల్ మండలంలోని భూముల రికార్డులను సర్వే శాఖ స్కానింగ్ చేసింది. ఈ క్రమంలో 2004 నుంచి 2007 మధ్య స్కానింగ్ చేసేటప్పుడు మధురవాడలో సర్వే నంబర్లు 367, 368, 369, 370, అదేవిధంగా కొమ్మాది, పరదేశిపాలెంలో పలు ప్రభుత్వ భూముల రికార్డులు మార్చేశారు. రెవెన్యూలో కొందరు అ?ధికారులు, రియల్టర్లు కలిసి.. రికార్డుల్లో ప్రభుత్వ భూమి బదులు కొందరు వ్యక్తుల పేర్లు నమోదు చేశారు. క్లాసిఫికేషన్‌లో జిరాయితీగా పేర్కొంటూ ట్యాంపర్ చేశారు. తర్వాత సదరు రికార్డుల్లో ఉన్న వ్యక్తులు, వారి తరఫున రియల్టర్లు రంగ ప్రవేశంచేసి భూముల స్వాధీనానికి ప్రయత్నించారు. సర్వే నంబరు 367లో కొన్ని నిర్మాణాలు చేపట్టడంతో అధికారులు అప్రమత్తమై రికార్డులు పరిశీలించినపుడు ట్యాంపరింగ్ చేసినట్టు గుర్తించారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించారు.



# జీవనానందమైన కవిత్వం




కవిత్వమే ఒక జ్వరమై నిలువెల్లా కుదిపేసిన రోజులు, మళ్ళీ ఆ కవిత్వమే మందై ఊరడించిన రోజులు కవిత్వ ప్రేమికు లందరి జీవితాల్లోనూ ఉంటాయి. అట్లాంటి అనుభవాలే ఇంకా ఇంకా ఆకలిగా కొత్త కవిత్వాలను వెదుక్కునేలా చేస్తాయి. రాసేలా చేస్తాయి. "నీకై బ్రదుకే ఒక తపమై వెదుకాడా"నంటాడు శ్రీశ్రీ అట్లాంటి పలవరింత లోనే. కానీ ఏమిటా కవిత్వం, ఎప్పటిది? పసివయసు సంభ్రమపు కళ్ళను కట్టి కూర్చోబెట్టిన అక్షరాలెవరివి? యవ్వనోద్రేకాల హృద యాన్ని ప్రేమ మంత్రాలై శాంతింపజేసిన పాదాలెవరివి? అక్షరాల పొత్తిళ్ళలోనే జీవితం మళ్ళీ దొరకనుందని నమ్మకం కలిగించిన క్షణాలను, తీర్పరితనాలు ఎరుగని తోడై అక్షర మొక్కటే సేదతీర్చిన క్షణాలను కానుకిచ్చిన కవులు ఎవరు? 'మాటలనియెడి మంత్ర మహిమ' తెలియకుండానే ఉద్వేగా లను కాగితం పైకి నెట్టుకుని కవిత్వంగా మలచుకున్న సందరాలే సౌందర్యం ఎట్లాంటిది? ఒక్కొక్క పుటా తిరగేస్తుంటే కాలాలు మెలిపడిపోయి, ఒక్కొక్క ముడిలో ఒక్కొక్క జ్ఞాపకం తగిలి పాఠకులను మంత్రముగ్ధుల్ని చేసే పుస్తకం ఎన్. వేణుగోపాల్ గారి 'కవిత్వంతో ములాఖాత్'. రాజకీయార్థ విశ్లేషకుడిగా పిలిపిం చుకోవడం తనకిష్టమని చెప్పుకునే వేణుని ఈ పుస్తకం కవి గానూ, కవిత్వ ప్రియుడిగానూ సరికొత్తగా పరిచయం చేస్తుంది. ఊహ తెలిసిన నాడే చెవిన పడ్డ భక్తి కవిత్వాలు మొదలు విద్యార్థి దశలో ప్రభావితం చేసిన రాజకీయ కవిత్వం దాకాబీ ప్రాచీన కవిత్వం నుండి పాశ్చాత్య దేశాల కవిత్వం దాకాబీ ప్రభావాల నుండి పశ్చాత్తాపాల దాకాబీ రాయకుండా ఉండలేకపోయిన క్షణాల నుండి రాయని కవితల దాకాబీ కోపాల నుండి కన్నీళ్ళ దాకా... ఈ పుస్తకం ఒక ఉద్వేగాల పుట్ట. ఒక గొప్ప కవిత తన మనసులో ఎలా అంకురించిందో కవి చెప్పలేకపోవచ్చునేమో కానీ, తనకు రససిద్ధి కలిగించిన కవితను తొలిసారి చదివిన క్షణాలను పాఠకుడు అంత త్వరగా మర్చిపోడు. ఆ ఉద్వేగభరితమైన క్షణాలను ఇతరులతో పంచుకునే ప్రయత్నం చేసినప్పుడు, ఆ కవిత లోని బలమేమిటో స్పష్టమవడం ఒక్కటే కాకుండా, ఆ కాసిన్ని అక్షరాలతో ఒక మనిషి మరొక మనిషి మీద నెరపిన ప్రభావం కూడా అర్థమై, రాత అన్న ప్రక్రియ మీద గౌరవమూ ప్రేమా పెరుగుతాయి. ఈ సంపుటిలో వేణు ప్రస్తావించిన కవితలన్నిటి వెనుకా బలమైన జీవన నేపథ్యముంది. ఆయా కవితల నుండి విడదీసి చూడలేని సామాజిక రాజకీయ లేదా వ్యక్తిగత సందర్భముంది. రహస్యంగా తన జీవితం మొత్తాన్నీ పెనవేసుకున్న కవిత్వోద్వేగాన్ని ఒక మనిషి పున శ్చరణ చేసుకోవడముంది. ఎన్ని సందరాలు వేణుకి కవిత్వమూ జీవితమూ వేరు కాదని చెప్పాయో, అంతకన్నీ నిరూపించాయి కూడా. పుస్తకంలో పంజాబీ కవి అవతార్ సింగ్ పాష్ గురించి రాసిన వ్యాసంలో%--% న్యూయార్క్ వీధుల్లో, ఒక టాక్సీలో డ్రైవర్‌తో మొదలైన మామూలు సంభాషణ కవిత్వంలోకెలా మళ్ళిందో, వాళ్ళు ఇద్దరూ కలిసి తమకు ఇష్టమైన కవిని ఎలా స్మరించుకున్నారో, ఎంత ఉద్వేగానికి లోనయ్యారో, ఒళ్ళు గగుర్పొడిచే కథనంతో రాసుకొస్తారు వేణు. "సబ్ సే కతర్నాక్ హోతా హై హమారే సప్నోన్ కా మర్నా" (మన కలలు చనిపోవడం అన్నిటి కన్నా ప్రమాదకరం) అని ఒక కవి రాసిన గీతాన్ని ఇట్లా అపరిచితులు గొంతు కలుపుకుంటూ పరాయి దేశంలో పాడుకోవడం కవికీ కవిత్వానికీ ఎట్లాంటి గౌరవం కైఫీ ఆజ్మీ కవిత్వం గురించి రాసిన వ్యాసం కూడా అట్లాంటిదే. కవిత్వమొక్కటే కాదు, దాని చుట్టూ ఉన్న జీవితం కూడా ఈ వ్యాసాల్లో కుదురుకున్నందుకేమో, ఈ పుస్తకం మామూలు కవిత్వ పుస్తకాల్లా అంతా ఒకేసారి చదవలేమనే ఇబ్బంది కలిగించదు. విప్లవం కూడా సరిగ్గా ప్రేమలానే ఒక కవితాత్మక భావన అన్న వాక్యానికి ఈ పుస్తకంలో దొరికిన వివరణ, తొలియవ్వన కాలాల్లోని విలువలను, ఆదర్శాలనూ మళ్ళీ కళ్ళ ముందుకు తెచ్చి హృదయాన్ని బరువెక్కిస్తుంది. అట్లానే వ్యాసాల్లో ఎక్కడికక్కడ కూర్చిన కవితల ఎంపిక, ఆ కవితల్లోని అందం రీడబిలిటీకి అదనపు బలం. కైఫీదే 'ముద్దు' అన్న కవిత: "ఈ సౌందర్యభరితమైన కళ్ళను ముద్దాడినప్పుడల్లా కటికచీకటిలో వందల దీపకళికలు వెలుగుతాయి పూలూ, మొగ్గలూ, జాబిల్లీ, నక్షత్రాలూ మాత్రమే కాదు ప్రత్యర్థి కూడా ఆమె పాదాల ముందు మోకరిల్లుతాడు." ఒక నచ్చిన కవిత కోసం వెదుక్కోవడం, ప్రత్యేకించి అది వేరే దేశానిదైతే ఈ వెబ్ సెర్చ్ కాలాలకు ముందు ఆ వెదుకులాటలో ఉన్న తపన, ఆ వెదికింది దొరికితే అందే మహదానందం, నెరుడా మీద రాసిన వ్యాసంలో కనపడుతుంది. నెరుడా 'పోస్ట్‌మాన్' కథ కూడా వేణు అనువాదం చేశారు. అది నవలికే కానీ ఆ చిన్నపుస్తకం నిండా పరుచుకున్న కవిత్వ సౌందర్యానికి, శక్తికీ ఇది కూడా ఈ సంపుటిలో చేర్చవలసిన విషయమే. గంభీరంగా చెప్పాలన్న ఆకాంక్ష వల్లో ఏమో తెలుగు సాహిత్యంలో కవిత్వ విమర్శ, పరామర్శ కూడా చాలాసార్లు రసహీనంగా ఉంటాయి. రచనకు ఎడంగా నిలబడి పరామ ర్శించడం లోని నిష్పాక్షికత కన్నా, రచనతో మమేకమై పొందే అను భవాన్ని పంచుకునే నిజాయితీ ఏ రకంగానూ తక్కువ కాదని ఈ పుస్తకం చదివితే నాకు అనిపించింది. అనువాదాలేమిటీ, వార్షిక కవిత్వ సంకలనాలేమిటీ, 'పోయమ్స్ దట్ మేక్ గ్రోన్ మెన్ క్రై' లాంటి పుస్తకాల హృదయమేమిటీ %--% ఈ 'కవిత్వంతో ములాఖాత్' ఎన్నెన్ని విశేషాలను సహృదయస్పందన అన్న దారానికి కట్టిచూపిందో లెక్కే లేదు. 'సృజన' పత్రిక, బెజవాడ రోజులు ఒక తరం సాహిత్య చరిత్రను చెప్పినట్టే ఉన్నాయి. ఒక మాట నుండి ఇంకో మాటకి, ఒక కవిత నుండి ఇంకో కవితకి, ఇంకో పుస్తకానికి, అలవోకగా పాఠకుడిని లాక్కెళ్ళింది ఈ పుస్తకం. ఊరికే తీసుకువెళ్ళడమే కాదు, పాఠకుడు తాను స్వయంగా ఇవన్నీ వెదుక్కుని చదివేందుకు సమాయత్తపరచింది. ఎందుకు ఇవన్నీ చెప్పుకోవాలి, నచ్చిన కవితలను ఎందుకు మననం చేసుకోవాలి? ప్రభావాలను గమనించుకోవడం, వాటిని వేణులా హృదయం పరిచి పంచుకోవడం సృజనాత్మకతను తట్టి లేపడానికి అతి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గాలు. రాసుకో వడానికి జీవితం ప్రసాదించే వేల సందరాలేను ఉదహ రిస్తూ, "రాయాలి" అన్న ఊహనివ్వడం, "రాయగలను" అన్న నమ్మకాన్నివ్వడం మామూలు విషయాలు కావు. కవితలను జ్ఞాపకాల దీపకాంతిలో ఎత్తి చూపిస్తూ, ఏ వ్యక్తీకరణల్లో ఏ కొత్తదనం గల్లంతు చేసిందో గమనించుకోవడం రాసేవాళ్ళకు మరీ ఉపయోగకరం. ఆ రకంగా, ఈ పుస్తకం ఒక అధ్యయన గ్రంథం. కవిత్వం రాయడానికి పాఠాలు, ప్రత్యేకంగా క్లాసులు ఉండవు. ఉన్నా అవేం పని చేస్తాయన్న ఆశ నాకైతే లేదు. కవిత్వంతో ఈ తరహాలో మమేకమవ్వడం ఒక్కటే దానికి మార్గం. తెలుగులో ప్రస్తుతం, స్నేహితులైనందుకు తప్పక వెల్లడయ్యే పొగడ్తలున్నాయి. భావజాలానికి భిన్నంగా ఉన్నందుకు వచ్చిపడే విమర్శలున్నాయి. కానీ, సాహిత్య సందరాన్నీ పంచుకుంటూ సాహిత్యం మీద ప్రేమ పెంచే పుస్తకాలు ఇప్పటి అసలు సిసలు అవసరం. కవిత్వం అర్థం కాని పదార్థమై జనాలకు ఎడమై పోకుండా ఉండాలంటే, కవిత్వంతో ముడిపడ్డ జీవితం మొత్తాన్నీ అక్షరబద్ధం చేసి ఉత్సవం చేసుకున్న ఇలాంటి పుస్తకాలు రావాలి. దేశాలకూ భాషలకూ అతీతంగా మనుషులను ఏకం చేసే కళను, పొంగిపోయే హృదయంతో ఇట్లా స్మరించుకోవడం తెలియాలి. సుకవి జీవించు ప్రజల నాల్కల యందు అన్న మాటలను నోరు విప్పి నిజం చేయడం కావాలి. మన మన ఏకాంత మందిరాల్లో, నవ్వుల్లో, నిస్సత్తువగా సోలిపోయిన నీరసపు క్షణాల్లో, నిరసనల్లో, స్నేహాల్లో, ప్రేమల్లో %--% అమాంతం వచ్చి హత్తుకునే కవిత్వ పాదాలకు మొక్కి ఇట్లా, గుండెల మీదే ఉండనివ్వాలి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com